


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 26, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-



## సాయంత్రం 5 దాటితే కష్టాలే

- ఆ నగరాల్లో దారుణమైన ట్రాఫిక్!
- రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు
- సమయానికి చేరుకోలేకపోతున్న ఉద్యోగులు, విద్యార్థులు
- ప్రధాన నగరాల్లో ఈ తిప్పలు తప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు

# పేరు మారినంత మాత్రాన బుద్ధి మారదు



- పథకాలన్నీ బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారాయి
- యూపీఏ ఇండియా కూటమిగా మారింది
- టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారింది
- బీఆర్ఎస్ నుంచి తెలంగాణకు విముక్తి లభించాలి
- బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు
- 'కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నాయి
- కేసీఆర్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే ప్రారంభమయింది.
- బీఆర్ఎస్ గతంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది
- బీజేపీ అంటే కేసీఆర్‌కు భయం
- తెలంగాణ అభివృద్ధి మోదీ సంకల్పం మీకు నేను గ్యారంటీ ఇస్తున్నా
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

కామారెడ్డి

తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ నేడు కామారెడ్డికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీకి బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఇక, కామారెడ్డిలోని డిగ్రీ కాలేజీ మైదానంలో బీజేపీ బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'పేరు మారినంత మాత్రాన వీరి బుద్ధి మారదు. యూపీఏ ఇండియా కూటమిగా మారింది. టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారింది. ఇండియా కూటమి అంటూ మళ్లీ మోసం చేసేందుకు జతకట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారి పిల్లల కోసం చూసుకుంటారు. బీజేపీ మాత్రం ప్రజల పిల్లల కోసం ఆలోచిస్తుంది. కేసీఆర్, రేవంత్ ఇద్దరూ



## తెలంగాణలో దొరల పాలన కొనసాగుతోంది

- నరేంద్ర మోదీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారు
- మోదీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారు
- నేడు దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోంది
- ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారు
- మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- కేసీఆర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- కుటుంబ, అవినీతి పాలనతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది
- కాంగ్రెస్‌తోనే రాష్ట్రం మళ్లీ కోలుకోలగదు

నిజామాబాద్/ఆదిలాబాద్

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని.. అక్కడ మోడీ.. ఇక్కడ కేసీఆర్ ఒకటే అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బోధన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. "నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు.. నాకు ప్రభుత్వ ఇంటిని తొలగించారు" అని అన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని తెలిపారు. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారని రాహుల్

## సీపీఎం పోటీలో లేని చోట కాంగ్రెస్‌కు మద్దతు



- సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం
- తెలంగాణలో హంగ్ వస్తే బీఆర్ఎస్, బీజేపీతో కలుస్తుంది
- యాంటీ బీజేపీగా అందరినీ ఏకం చేస్తానని చెప్పిన కేసీఆర్ ఒంటరిగా పోటీ చేస్తున్నారు
- ఇండియా కూటమిలో ఉన్నాం కాబట్టి కాంగ్రెస్‌కే తమ మద్దతు ఉంటుంది
- దేశ వ్యాప్తంగా బీజేపీ ఓటమి కోసమే తమ పోరాటం

హైదరాబాద్

ప్రధాని మోదీ ప్రభుత్వానికి అకౌంటబిలిటీ లేదని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం విమర్శించారు. తెలంగాణలో హంగ్ వస్తే బీఆర్ఎస్, బీజేపీతో కలుస్తుందని చెప్పారు. యాంటీ బీజేపీగా అందరినీ ఏకం చేస్తానని చెప్పిన కేసీఆర్ ఒంటరిగా పోటీ చేస్తున్నారని మండిపడ్డారు. సీపీఎం పోటీలో లేని చోట ఇండియా కూటమిలో ఉన్నాం కాబట్టి కాంగ్రెస్‌కే తమ మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో హంగ్

## సుందర్ పిచాయ్‌పై గూగుల్ మాజీ ఉద్యోగి ఘాటు వ్యాఖ్యలు

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందే ఉంది



- తెలంగాణలో పదేండ్లలో ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- కాంగ్రెస్ పార్టీ మత పరంగా ఓట్లు పొందాలని ప్రయత్నం చేస్తోంది
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ వంటి మైనార్టీ గురుకులాలు ఉన్నాయా?
- బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో బీజేపీతో జత కట్టలేదు

నిజామాబాద్

గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా చేసిన అభివృద్ధికి నేనే సాక్షమన్నారు మంత్రి కేటీఆర్. నిజామాబాద్ జిల్లా ఖిల్లా రోడ్‌లో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌కు ధీటుగా నిజామాబాద్‌లో ట్యాంక్‌బండ్ ఏర్పాటు చేశారు. నగరంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ పనులు పూర్తి చేశాం. ప్రజలు కష్టాల్లో ఉన్న కరోనా సమయంలో సొంత డబ్బుతో గణేష్ గుప్తా సేవలు అందించారు. తెలంగాణలో 10 ఏండ్లలో ఒక్క మత ఘర్షణ లేకుండా ప్రశాంతంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మత పరంగా ఓట్లు పొందాలని ప్రయత్నం చేస్తోంది. కామారెడ్డిలో పని చేయలేని షబ్బీర్ అలీ

## పదవులు కాదు.. రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యం

**పీడ వదిలించుకోకపోతే యువతకు భవిత ఉండదు**

**చంద్రబాబుకే అలా అయితే.. మన పరిస్థితేంటి?**

**హైదరాబాద్‌అభివృద్ధి వెనుక బాబు విజన్ .. టీడీపీ నేతలతో జనసేనాని**

విశాఖపట్నం, నవంబరు 25 : గడచిన నాలుగున్నరేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, ఇటువంటి పరిస్థితుల్లో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు ముఖ్యం తప్ప, పదవులు కాదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. ఫిషింగ్ హార్బర్‌అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు సాయం అందించేందుకు శుక్రవారం విశాఖపట్నం వచ్చిన పవన్ కల్యాణ్ రాత్రికి నోవాటెల్ హోటల్‌లో బస చేయగా, శనివారం ఉదయం ఆయనను విశాఖ జిల్లాకు చెందిన టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, వైసీపీ పాలనలో ఇబ్బందులు, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు, విశాఖలో భూముల దోపిడీ, అక్రమ కేసుల బనాయింపు తదితర అంశాలు వారిమధ్య చర్చకు వచ్చాయి. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తెలుగువారు బాగా దెబ్బతిన్నారని, దీనిపై రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## అధికారంలో ఉన్న పదేళ్లలో తెలంగాణకు ఏం ఒరగబెట్టారు?

**10,116 ఉద్యోగాలనే భర్తీ చేశారు.. ఎప్పుడైనా పోటీ పరీక్షలు రాసినవా?**

**కర్ణాటకలో 100 రోజుల్లో.. 2.5 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది?**

**రాహుల్‌కు కేటీఆర్ 20 ప్రశ్నలు.. ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్**





## గుంతల మయమైన నల్గొండ భువనగిరి రోడ్డు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నల్గొండ భువనగిరి రోడ్డు ఇరువైపులా గుంతలు ఏర్పడి వర్షం పడితే చాలు చెరువులను తలపిస్తుంది,ఈరోడ్డు వెంబడి నిత్యం కొన్ని వందల వాహనాలు తిరుగుతుంటాయి, ఎంతోమంది రాజకీయ నాయకులు లీడర్లు రోడ్డు వెంబడి వెళ్తుంటారు అయినా ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేకుండా పోయిండు, బస్టాండ్ దగ్గర వయోవృద్ధులు మహిళలు బస్సు ఎక్కాలి అన్న దిగాలన్న బురదమయం కావడంతో కాలు కింద పెట్టే పరిస్థితి లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు, అయినను సంబంధిత అధికారులు గానీ నాయకులు లీడర్లు గాని ఎవరు పట్టించుకోవడం లేదు, ఇకనైనా అధికారులు స్పందించి ఈ యొక్క రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదాల బారిన పడకుండా చూడవలెనని స్థానిక ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.




## అందరికీ పోస్టల్ బ్యాలెట్ వినియోగి చుకునే విదంగా అవకాశం కల్పించండి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 25.కోరుట్ల ఆర్ డి ఓ / ఎలక్షన్ ఆఫీసర్ గారిని టీ ఎస్ యూ టీ ఎఫ్ కోరుట్ల మండల శాఖ కలిసి కోరుట్ల నియోజక వర్గ పరిధిలో గల ఉపాధ్యాయుల పి ఓ /ఏ పి ఓ / ఓ పి వో ఓటు సకాలంలో ఇక్కడే వినియోగించుకునే అవకాశం కల్పించాలని అలాగే లిస్ట్ లో పేరు లేని వారి సమస్యను ఆలస్యం అవకుండా వెంటనే పరిష్కరించాలని ప్రాతినిథ్యం చేయడం జరిగింది. దీనికి వారు స్పందిస్తూ మొదట లిస్ట్ లో ఉన్న ఉపాధ్యాయులు అయా నియోజక వర్గ పరిధిలో ఉపాయోగించుకోవాలని అనివార్య కారణాల దృష్ట్యా వినియోగించకొకపోయిన మరో రెండు రోజులు కూడా ఓటు వేసే అవకాశం ఇక్కడ కల్పిస్తామని, ప్రతి ఒక్క పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించు కునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి మాసం చిరంజీవి,జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ లు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే యాదయ్య గెలుపు ఖాయం శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ శ్వేత పాండురంగారెడ్డి

శంకర్‌పల్లి: నవంబర్ 25: ( వార్త మిర్రర్ న్యూస్ ): చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గెలుపు ఖాయమని శంకర్పల్లి మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పలు కాలనీలలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకే ఓటేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ రఘునందన్ రెడ్డి, నాయకులు తాజుద్దీన్, పెద్ది వినోద్, మనీ ప్రకాష్ ఉన్నారు.



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 25 చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బిజెపి,కాంగ్రెస్, టిడిపి వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు యువకులు మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలో సాధారణంగా ఆహ్వానించారు.తనంతరం మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు లాంటి ప్రజలకు ఉపయోగపడే పథకాలు అమల్లో బిఆర్ఎస్ పార్టీ ముందుందని అన్నారు. యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ తూర్పునూరి నరసింహ గౌడ్ ఉప ఎన్నిక తర్వాత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల నియోజకవర్గ అభివృద్ధి రథంలో నడుస్తుందని ఆశ భాగం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారి లో తూర్పునూరి బాబుగౌడ్,చెరుకు అశోక్ గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్ , చెరుకు లింగస్వామి గౌడ్, మార్గం రాజు యాదవ్, చెరుకు వెంకటయ్య గౌడ్, చెరుకు రాము గౌడ్,బొల్లోజు విశ్వరూపం చారి,బొదుల లింగస్వామి, ఏర్రసాని శ్రీను, ఉప్మగుల వెంకటేష్,బెదరకోట వెంకటేష్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, చంద్రయ్యగౌడ్, కల్లెం నాగరాజు గౌడ్, చోలెట్ మల్లేష్ చారి, చౌహాన్ శ్రీను ఎస్.కె షరీఫ్, ఎండీ ఖథర్, చెరకు శివాజిగౌడ్, చైతన్న గౌడ్, బాలగొని శ్రీనుగౌడ్, బొల్లోజు ప్రశాంత్, ఉప్మగుల నర్సింహ, తొర్పునూరి నర్సింహ, మీసాల సురేష్,యాదగిరి పార్టీలో చేరినారు, ఈ కార్యక్రమంలో13వవార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు, మున్సిపల్ అధ్యక్షుడు ముత్యల ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు తొర్పునురి నర్సింహ చేవగోని వెంకటేష్ గౌడ్, చెవగాని మహేష్ గౌడ్, గౌడ్,దేవరపల్లి గోవర్దన్ రెడ్డి,పాశం సంజయ బాబు, గుణమొని మల్లేష్ యాదవ్, మొదుగల అంజయ్య,తొర్పునూరి సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# మీకు ఓటెందుకు వేయాలో చెప్పండి సార్

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బహిరంగ లేఖరాసిన చుక్క గంగారెడ్డి

### వెలుగులోకి అంజామాన్ బ్యాంక్ దోపిడీ

### కోరుట్ల లాకప్ డెత్ భూ కబ్జాలు కిడ్నాప్ లు చిత్ర హింసలు

వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 25: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సూటిగా ప్రశ్నిస్తూ ధర్మపురి నియోజక వర్గ ప్రజలు మీకు ఇంకా కూడా ఓటెందుకు వేయాలో చెప్పాలంటూ సీనియర్ జర్నలిస్ట్ ప్రముఖ ఉద్యమ కారుడు తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి శనివారం బుగ్గారం నుండి ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు నియోజక వర్గంలోని ప్రజా సమస్యలు పదేండ్ల పాలనలో నియోజక వర్గ ప్రజలపై చిత్ర హింసలు కుట్ర పూరిత చర్యలు దోపిడీలు భూ కబ్జాలు ప్రజలకు జరిగిన అన్యాయాలు అక్రమాలు అక్రమ కేసులు దాడులు దౌర్జన్యాలు నాణ్యత లేని అభివృద్ధి పనులు విచ్చల విడిగా నిధుల దుర్వినియోగం, వరిధాన్యం దోపిడీ, విద్య వైద్యం లపై కొప్పుల నిర్లక్ష్యం ఇథనాల్ ఇండస్ట్రీ, నీళ్ళ దోపిడీ త్రాగు నీరు ఇతరత్రా సమస్యలపై 80 ప్రశ్నలతో 15 పేజీల బహిరంగ లేఖను చుక్క గంగారెడ్డి రూపొందించారు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కొప్పుల ఈశ్వర్ ను చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుండి ధర్మపురి ఎమ్మెల్యే గా నాలుగు సార్లు గెలిచి ప్రభుత్వ చీఫ్ విప్ గా మంత్రిగా ఉండి కూడా కొప్పుల ఈశ్వర్ నియోజక వర్గ ప్రజలకు తీరని అన్యాయం చేశాడు తప్పా మేలు చేసిన దాఖలాలు లేవని అన్నారు దొంగలను దోపిడీ దారులను, మాఫియాను స్మగ్లర్లను భూ కబ్జా దారులను పెంచి పోషించాడని ఆరోపించారు కొప్పుల ఈశ్వర్ అండదండలతోనే ధర్మపురి నియోజక వర్గంలోని ప్రజలకు అనేక రకాలుగా ముప్పు వాటిల్లిందని అన్నారు అరాచకాలు అక్రమాలు దోపిడీలు దాడులు దౌర్జన్యాలు భూ కబ్జాలు దుర్వినియోగాలు హత్యలు మోసాలు విచ్చల విడిగా పెరిగి పోయాయని అన్నారు గ్రామాలలో పంచాయతీల పేరుతో కూడా బిఆర్ఎస్ నేతలు అక్రమంగా అన్యాయంగా దోచుకున్నారని ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను కూడా అర్హత లేని బిఆర్ఎస్ కార్యకర్తలకు వారి అనుచరులకు కట్టబెట్టారు తప్ప నిజంగా అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల ప్రాణాలు తీసైన ఇథనాల్ ఇండస్ట్రీ కట్టి తీరుతాం అన్న దృడ సంకల్పంతో స్థంభంపల్లి పాషిగామ ఇతరత్రా గ్రామాల ప్రజలపై మంత్రి కొప్పుల ఈశ్వర్చిత్రహింసలు చేయించారని అన్నారునేడు మాట మార్చి ఓట్ల రాజకీయం చేస్తూ నా ప్రాణం ఉన్నంత వరకు ఇథనాల్ ఇండస్ట్రీ కట్టనీయనని కొప్పుల ఈశ్వర్ మోసపూరిత మాటలతో ప్రజలను మరోసారి మోసం చేసి ఓట్లు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు2013 డిసెంబర్ లో జరిగినధర్మపురి అంజమాన్ బ్యాంక్ పిఏసిఎస్ దొంగ తనం



అసలైన దొంగలను పట్టి సొత్తు రికవరీ చేయక పోవడం కోరుట్ల లాకప్ డెత్ లో బుగ్గారంకు చెందిన సాన చంద్రయ్య హత్య బిబి రాజ్ పల్లిలో యువకుని కిడ్నాప్ తుపాకీతో బెదిరింపులు ఒక ఎస్సీ యువకుని పై సాక్షాత్తు మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మ దిన వేడుకల్లోనే భౌతిక దాడి బుగ్గారం జీపిలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం లక్షల్లో రికవరీ అయినా సర్పంచ్ సస్పెండ్ కాకపోవడం అక్రమ కేసులు పెట్టడం దళిత బిడ్డలను మోసాలకు గురి చేయడంరాయపట్నం తో సహా నియోజక వర్గంలోని ఏడు మండలాలలో గల భూ కబ్జాలు ఇసుక మాఫియా అధికారుల బదిలీలకు భారీగా చేతి వాటాలు ఇతరత్రా ప్రధాన సమస్యలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ కూడా బాధ్యుడని చెబుతూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు కొప్పుల ఈశ్వర్ పరిపాలన కాలమంతా దొంగలు దోపిడీ దారులు రౌడీలు గుండాలు రాజ్యం ఏలారని, వారికే ఈ ఈశ్వరుడు పట్టం కట్టి ప్రజలను వేదించెందుకు పరోక్షంగా సహకరించాని ఆవేదన వెలిబుచ్చారుఇంతటి నేరాలు ఘోరాలు చేయించి కూడాఇంకా ఏమి మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడగడానికి వస్తున్నావని మంత్రి కొప్పుల ఈశ్వర్ ను చుక్క గంగారెడ్డి సూటిగా ప్రశ్నించారుధర్మపురి నియోజక వర్గ ప్రజలు కొప్పుల ఈశ్వర్ కు తగిన బుద్ది చెప్పడానికి ఎప్పుడో సిద్ధమై అవకాశం కోసమే వేసి చూశారని అన్నారు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కొప్పుల ఈశ్వర్ ను తన ఇంటి దొంగల ద్వారానే వీడ్కోలు చెప్పించి సాగనంపే రోజు వచ్చిందన్నారు ధర్మపురి ప్రజలు గత 14 ఏండ్లుగా అనుభవించిన బాధలు కష్టాలు నష్టాలు ఇతరత్రా అన్ని కూడా కొప్పుల ఈశ్వర్ కు అతని అనుచరుల కు శాపాలుగా మారాయని అన్నారు వాటన్నిటికీ తగిన విధంగా ఈ నియోజక వర్గ ప్రజల ఉసురు తలుగక మానదు అని చుక్క గంగారెడ్డి హితవు పలికారు



## డమ్మీ ఈవీఎం ప్యాడ్లతో తో ఓటర్లకు అవగాహన

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు డమ్మీ ఈవీఎం ప్యాడ్ల తో ఓటర్లకు అవగాహన కల్పించారు. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం శనివారం ఇండ్లు, దుకాణాలు తిరుగుతూ డమ్మీ పోలింగ్ ఈవీఎం బాక్స్ ల ద్వారా ఓటర్లకు చేయి గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా బిక్షం,జిట్టా రవి,బోడ శ్రీను,స్వామి,కుక్కల మోహన్,బూడిద చంద్రశేఖర్,జిట్టాసైదులు, జిట్టా శ్రీకాంత్,సాయి తో పాటు సిపిఐ పార్టీ నాయకులు బోలుగూరి లింగయ్య,గ్యార శ్రీను, చింత సురేష్ పాల్గొన్నారు.



## ఉచిత విద్య,ఉచిత వైద్యం బిజెపితోనే సాధ్యం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 25.176 బూత్ కమిటీ ఆధ్వర్యంలోప్రతి ఇంటింటికి తిరుగుతూ బిజెపి మేనిఫెస్టోకరపత్రాలనుఅందించడం జరిగింది.ఎంపీ ధర్మపురి అరవింద్ ను మన పార్లమెంటు పరిధిలోనిఏడు నియోజకవర్గాలలో బిజెపి గెలుపు దిశగా పయనిస్తుంది,ఆ గెలుపు వల్ల తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని ఉంది.తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య, ఆధునికమైన వైద్యం కేవలం బిజెపితోనే సాధ్యపడుతుంది.ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్ లు అందించి వారి లక్ష్యాలను చేరుకునే విధంగా బిజెపిపార్టీ సాయపడుతుంది,అలాగే అనారోగ్యానికి గురైన వారికి పది లక్షల రూపాయల ఆరోగ్య రక్ష గుర్తింపు కార్డు ఇచ్చి మెరుగైన వైద్యం అందిస్తాం.ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు గిన్నెల అశోక్,మునిసిపల్ కౌన్సిలర్ పెంటం గణేష్,బిజెపి నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్, కటకం వినయ్,దికొండ శ్రీనివాస్,మచ్చ సౌజన్య,నిరూప, నిర్మలశాంత,రుక్మిణి, రాజమణి, సంధ్య పాల్గొన్నారు.



## పైళ్ళగెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ళగెలుపు కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రతి ఒక్క ఓటరుకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని గెలిపించాలని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు ప్రజాప్రతితులు కార్యకర్తలు మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి కూతురు మన్విత రెడ్డి పాల్గొని ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరిగిని అభివృద్ధి భువనగిరి నియోజకవర్గంలో జరిగిందని,కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ అమలయ్యాయని,మూడోసారి ఎమ్మెల్యేగా పైళ్ళశేఖర్ రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని,ప్రతి ఒక్క ఓటరు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన మన్విత రెడ్డి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ సభ్యులు మహిళ సంఘాలవారు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానికేతర శాసనసభ్యుడు భువనగిరికి అవసరమా కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఇందిరా నగర్,రామ్ నగర్, పోచమ్మవాడ,ఎల్బీ నగర్,వంజరివాడ, బహార్పేట్ లలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు,మహిళలు మంగళ హారాతులతో,పూల వర్షంతో వార్డు ప్రజలు అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,యువతకు ఉద్యోగాలు లేవు, ప్రజలకు కొత్త రేషన్ కార్డులు లేవు,ఈ బీఆర్ఎస్ అవినీతి పాలన నుండి తెలంగాణను కాపాడుకోవాలని,ఇళ్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానన్న తెలంగాణ సర్కార్ మాటలకు మాత్రమే పరిమితం అయింది, పది సంవత్సరాల కాలంలో ఒక లక్ష ఇండ్లను కూడా కట్టించలేని ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ సర్కార్ లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లక్షలాది మందికి ఇళ్లు నిర్మించడం జరిగిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,ఈ రాక్షస పాలన అంతం అయ్యి ఇందిరమ్మ పాలన కావాలి కాంగ్రెస్ రావాలి అన్నారు,ఈ కార్యక్రమంలో టిపిసిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్,తెలంగాణ ఉద్యమకారుడు శెట్టి బాలయ్య యాదవ్,సిపిఐ,టిడిపి, బీఎస్పీ,వైఎస్సార్టిపి నాయకులు, పట్టణ, వార్డు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్,సిపిఐ నాయకులు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణుతి కళాశాల వార్షికోత్సవం




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాల 19వ వార్షికోత్సవాన్ని లక్ష్మి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా కళాశాల ఛైర్మన్ మ్యాకల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళారూపాలలో ప్రతిభ ను పెంచుకోవాలని, క్రమశిక్షణతో చదువుతూ ప్రతి విధ్యార్థి తమ లక్ష్యాలను సాధించే దిశగా నిత్యం ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గూడూరు రాము,ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు,డైరెక్టర్లు గట్టు వినయ్ కుమార్, ఉడుత రమేష్,మచ్చ శేఖర్, గంగారెడ్డి పాల్గొన్నారు.



## ప్రగతిలో ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### అధ్యక్ష, ఉపాధ్యక్ష, క్రీడా కన్వీనర్ పదవులకు ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ పద్ధతి నవంబర్ 25 విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శనివారం రోజు అధ్యక్ష ఉపాధ్యాక్ష, క్రీడా కన్వీనర్ పోటీలకు ఎన్నికలు నిర్వహించారు. ఒక్కో విభాగంలో ముగ్గురు విద్యార్థులు చొప్పున పోటీపడ్డారు. ఈ ఎన్నికల అవగాహన ప్రక్రియలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడంపై విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నో బ్యాక్ డే సందర్భంగా శనివారం రోజు ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు రిటర్నింగ్, ప్రిసైడింగ్, ఎన్నికల కమిషనర్ గా, పోలింగ్ ఏజెంట్లుగా బాధ్యతలు నిర్వహించారు. పాఠశాల స్కౌట్ విద్యార్థులు కంట్రోలింగ్ ప్రక్రియను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ బాలె అకాడమిక్‌డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ కు ఓటు వేయండి అభివృద్ధికి పట్టం కట్టండి.... ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

నడిగూడెం,వార్త మిర్రర్, నవంబర్,25కోదాడ నియోజకవర్గంలో స్థానిక మండలంలోని రామాపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కి ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ మొదటి వీ వీ యం లో మూడో నెంబర్ కారు గుర్తుపై ఓటు వేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు సూచిస్తూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించిందని వాటితో పాటు ఇంకా మెరుగైన అభివృద్ధి మరియు సంక్షేమ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ , సౌభాగ్య లక్ష్మి పథకం కింద 3000 రూపాయలు, ఆసరా పెన్షన్లు 5016, పెంపు, గృహలక్ష్మి కింద సొంత స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం, దశలవారీగా రైతుబంధును 16 వేల రూపాయలు ఎకరాకు పెంచే పథకాలు అందాలంటే బి ఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుపై ఓటు వేసి బొల్లం మల్లయ్య యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మునగ గోవింద్,పి ఎ సి ఎస్ నెంబర్ కోటిరెడ్డి, ఏనుగుల రామారావు, రామకృష్ణ,నాగిరెడ్డి,కార్యదర్శి బంక శంకర్ ,మందుల శీను, కొడకండ్ల వెంకట్ రెడ్డి మరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అనుమతి ఇవ్వరా ..

## ఓయూ జేఏసీ, టీపీపీఏ అధ్యక్షుడు.. పార్వతీ భాస్కర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25... రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విద్యార్థి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర కు అనుమతి ఇవ్వక పోవడం హాస్యాస్పదంగా ఉందని ఓయూ జేఏసీ చైర్మెన్, టీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు పార్వతీ భాస్కర్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆయన నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అందుతుంది విద్యార్థులు, నిరుద్యోగులు ఎన్నో కేసులు లాఠీ దెబ్బలు తిన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు నిరుద్యోగులకు ఉరితాళ్ల తప్ప ఉద్యోగాలు కరువైనవని ఆవేదన వ్యక్తం చేశారు.పూలు,పాలు,అలుగడ్డలు అమ్మి కోటీశ్వరులు మారారు,మరి డిగ్రీ లు,పీజీ, పీహెచ్డీలు చేసిన వారికి ఆత్మహత్యలు మిగిలాయి అని భాస్కర్ ఆరోపించారు.రాష్ట్రంలో కేసీఆర్ కుటుంభం లో 4 ఉద్యోగాలు వస్తే మా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంభ పాలన చేస్తు నియోజకవర్గ పరిధిలో అరాచకాలు, ఆక్రమణలు రెట్టింపు అయినట్లు ఆరోపించారు. ఈ మధ్యకాలంలో యం ఎన్ సి కంపెనీలు ఎమ్మెల్యే కమీషన్స్ కు కక్కుర్తి పడి స్థానిక నిరుద్యోగులకు మేసం చేసిన ఎమ్మెల్యే యాదయ్య ఓడించాలని కోరారు.కార్యక్రమంలో వడ్డే.శంకర్, శశికాంత్, అనిల్,సాయికుమార్ యాదవ్, మలోతు భవ్ సింగ్, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



## బీజేపీ ని గెలిపించండి ఇంటింటికి బీజేపీ ప్రచారంలో...వి. ఎన్.గౌడ్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీమండల కేంద్రంలో మునుగోడు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి గెలిపించాలని కోరుతూ బీజేపీ జిల్లా నాయకులు వీరమళ్ళ నర్సింహా గౌడ్ (వి. ఎన్. గౌడ్ ) గడప గడప కు తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "మునుగోడు లో 60 ఏండ్ల గోసలు తీరాలంటే బీజేపీ గెలిపించాలి,, బీసీ ని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి" అని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సూరపెల్లి శివాజీ,బీజేపీ మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి సాగర్,సూరపెల్లి జవహర్, నెర్లకంటి నాగరాజు,సోషల్ మీడియా మండల కన్వినర్ రాపర్తి ప్రదీప్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బద్దం గిరి గౌడ్, ఉష్కాగుల గిరి, కోగురి శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు....



## అమిత్ షా ని కలిసిన బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వెంకటాచారి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి గెలుపు కోసం తంగడపల్లి నుండి చౌటుప్పల్ వరకు అమిత్ షా రోడ్ షోకి విచ్చేసిన బిజెపి కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా విచ్చేసిన సందర్భంగా నారాయణపురం బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి ఆయనను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు..ఈ సందర్భంగా అమిత్ షా వారితో మాట్లాడుతూ మునుగోడు బిజెపి అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డిని గెలిపించి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగిరేయాలని కోరారు... బిజెపి పక్క రాష్ట్రలల్లో ఏ విధంగా అభివృద్ధి చేస్తుందో మన రాష్ట్రం అదేవిధంగా అభివృద్ధి జరుతుందని ప్రజలకు వివరించాలన్నారు..కేంద్ర ప్రభుత్వ పతకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు..మునుగోడు లో చలమల్ల కృష్ణా రెడ్డి బిజెపి గెలుపు కోసం మీరంతా కృషి చేయాలని వారికి సూచించారు..



## వేలాదిగా కదిలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎల్ ఆర్ కు..

### ఘన స్వాగతం పలుకుతున్న ప్రజల

మిర్యాలగూడ, నవంబర్ :- 25 ( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం శనివారం వేములపల్లి మండలంలోని గోగువారి గూడెం నుంచి ప్రారంభమై అన్నపురెడ్డి గూడెం, శెట్టిపాలెం, పచ్చారుగడ్డ, మొల్కపట్నం, రావులపెంట, ఎరుకలగుట్ట, తాళ్ళగడ్డ, పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, అగమోత్కుర్ గ్రామాలలో పర్యటించడం జరిగింది . ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో అపూర్వంగా ఆదరిస్తున్నారని బత్తుల లక్ష్మారెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తీసుకోవచ్చునా 6 గ్యారెంటీల పథకంతో పాటు, తాను చేసి సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు.30వ తారీఖున జరిగి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. గోగువారి గూడెం నీరుడి అనిల్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ కొండా సతీష్, వార్డ్ మెంబెర్స్ ధైద మాధవి, గావాండ్ల సుజాన, టిడిపి నాయకులు నర్సింగ్ శ్రీనివాస్ లను మరియు అన్నపురెడ్డి గూడెం గ్రామానికి చెందిన నాయకులు 20 మందిబత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ గ్రామాన ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే మిర్యాలగూడ గడ్డ పై కాంగ్రెస్ విజయం కాయం అని అర్థం అవుతోందని అన్నారు ... ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, ఎంపీపీ సునీత కృపయ్య , సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .



## ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి 3 వ సారి గెలిచి

## ముఖ్యమంత్రిగా కేసీఆర్ 3వ సారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు

## టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొట్టం శివా యాదవ్

ఎల్బీనగర్ 25 నవంబర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విజయం సాధించి మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం ఖాయమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కొట్టం శివా యాదవ్ జోస్యం చెప్పారు. ఎల్బీనగర్ మల్లికార్జున నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఎల్బీనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ పి. ఈశ్వరమ్మ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన విజయానికి దోహద పడతాయని గుర్తు చేశారు. కుల ,మతాలకు అతీతంగా యాదవ కులస్తుల తో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొట్టం శివా యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ కులస్తులు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను ఉపయోగించు కొని అభివృద్ధి సాధించారని గుర్తు చేశారు. ఎల్బీనగర్లో సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఏ ప్రాంతంలో జరగలేదని శివ యాదవ్ వెల్లడించారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ ల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎల్బీనగర్ పట్ల ఎలాంటి అవగాహన లేదని, ఇది ప్రజలు గమనించాలని యాదవ్ సూచించారు. కాంగ్రెస్ బిజెపి నాయకుల మాయ మాటలను ఎల్బీనగర్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని సుధీర్ రెడ్డిని ముచ్చటగా మూడవ సారి అధిగ మెజార్టీతో గెలిపించడానికి ఈ ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చాపల శ్రీనివాస్ యాదవ్ , అబ్బన బోయిన అజయ్ యాదవ్, జె. అశోక్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు తీర్చిన కేసీఆర్ ప్రభుత్వం

### గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు

### ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతీది నవంబర్ 25రాయికల్ మండలం రాజనగరం, ఆలూర్, వీరాపూర్, ధర్మాజీపేట, కైరిగూడెం, వస్తాపూర్, దావన్ పల్లి, కట్క పుర్ గ్రామాల్లో జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతు ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు లేవని, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంచామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా ఆసరా పెన్షన్లను 5016 పెరుగుతుందన్నారు. కెసిఆర్ ధీమా ఇంటింటికి ధీమా అని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల కేసీఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసి అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబ మహిళలకు నెలకు 3000 చొప్పున జీవనభృతి , కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా పేదలకు 15 లక్షల వరకు ఆరోగ్య బీమా, మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమైక్య సంఘాలకు సొంత భవనాలను నిర్మిస్తామన్నారు. అలాగే బిఆర్ఎస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న రైతుబంధు సాయాన్ని పదివేల నుండి దశలవారీగా 16 వేలకు, దివ్యాంగులకు 6016 రూపాయల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. గత పది ఏళ్ల క్రితం తెలంగాణలోని పల్లెలు ఏ విధంగా ఉండే? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పల్లెలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో ప్రజలు గమనించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమమన్నారు. ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఎన్నికలవేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ ప్రజలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, జెడ్పిటిసి సభ్యురాలు జాదవ అశ్విని, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్. సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## విస్డం హైస్కూల్లో మాక్ ఎలక్షన్స్

వార్తా మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25రాయికల్ పట్టణంలోని విస్డం హైస్కూల్లో శనివారం రోజున మాక్ (మాదిరి) ఎలక్షన్స్ నిర్వహించారు. ఎలక్షన్స్ లోని మూడు విభాగాలలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, క్లాస్ రిప్రెసెంటేటివ్ ( తరగతి ప్రతినిధి) 132 మంది విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో 51 మంది ఉపసంహరించుకోగా చేసుకోగా 81 మంది పోటీలలో పాల్గొన్నారు. వీరికి పోటీకి కావలసిన గుర్తులు శుక్రవారం ఎలక్షన్ కమిటీ అందజేశారు. శనివారం పోలింగ్లో 700 మంది విద్యార్థులు 30 మంది ఉపాధ్యాయ సిబ్బంది ఓటు వేసి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ భారతదేశము ప్రజాస్వామ్య దేశం అని అటువంటి ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే నాయకులను ప్రత్యక్షంగా ఎన్నుకునే ఏకైక మార్గం ఈ ఎన్నికలు అని, అటువంటి ఎన్నికల విధివిధానాలు ఓటు యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పాలనా విధానం ప్రతినిధుల ఎన్నిక గురించి ప్రత్యక్ష అనుభవం కల్పిస్తూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ మాక్ ఎలక్షన్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. విజయం సాధించిన విద్యార్థులను పూల మాల శాలువలతో సత్కరించి ప్రమాణ స్వీకారం చేయించి వారి బాధ్యతలను తెలియజేశారు.కార్యక్రమంలో పలువురు విద్యార్థులే ప్రొసిడింగ్ ఆఫీసర్స్ గా పోలింగ్ ఏజెంట్ గా పోలీస్ సిబ్బందిగా అబ్జర్వర్లుగా వారి బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇకపై జర్నలిస్టుల జోలికివస్తే కటకటాలే...తస్మాత్ జాగ్రత్త సుప్రీంకోర్టు సంచలన తీర్పు

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25.ప్రజలకు సామాజిక సేవలో నిస్వార్ధంగా సేవలు అందించే జర్నలిస్టులను తిట్టినా, బెదిరించి నా లేదా కొట్టిన నేరస్తులకు 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష లేదా 50,000/- రూపాయల జరిమానాకు శిక్షారులవుతారని భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ మేరకు 23 నవంబర్ 2023 గురువారం నాడు ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో జర్నలిస్టులు వృత్తిపరంగాఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ జర్నలిస్టులు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నారు. దీని వల్ల రాజకీయ నాయకుల నుంచి ఒకింత రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## ఎగిరేది గులాబీ జెండానే...సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి... 6వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు



చౌటుప్పల్, వార్త మిర్రర్ :రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని... రైతు బంధు ఎకరానికి మొదటి ఏడాది 12 వేల నుంచి ఐదు సంవత్సరాల కాలంలో 16 వేలకు పెంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. రైతు బీమా పథకం ద్వారా లక్ష మందికి పైగా రైతులు లబ్ధి పొందాలని 73 వేల కోట్లు రైతు బంధు పథకం ద్వారా అందిస్తున్నారన్నారు.రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని... సౌభాగ్య లక్ష్మి పథకంతో పేద మహిళలకు 3000 గౌరవ భృతి ఇచ్చేందుకు మ్యానిఫెస్టో లో పేర్కొన్నారని.. దేశంలో ఎక్కడలేని విధంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు. స్వయం శక్తి గ్రూపులకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వైద్యశాలలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించారని ఇప్పటివరకు పది లక్షల ఉన్న ఆరోగ్య బీమా గరిష్ట పరిమితిని కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకంతో 15 లక్షలకు పెంచి మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు.ఆసరా పెన్షన్ తో అర్హులైన వారికి చేతన అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని... రూ 3 వేలు ఉన్న పెన్షన్ ప్రతి సంవత్సరం పెంచుతూ రూ,5 వేలు ఇచ్చే%శీ%దుకు చర్యలు తీసుకున్నారన్నారు. అదేవిధంగా దివ్యా%శీ%గులకు పెన్షన్ ఇటీవల రూ,4 వేలకు పెంచారని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ పై ఉన్న బియ్యం అందించినందుకు అన్నపూర్ణ పథకం మ్యానిఫెస్టో తో సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని.... దీంతో 93 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదన్నారు. అదేవిధంగా రూ, 400 లకే వంట గ్యాస్ అందించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని... అదే విధంగా అగ్రవర్ణ పేదలకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నని కెసిఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ 50 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏ విధంగా ఉండేదో నేడు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని...రేవంత్ రెడ్డి అధికారాన్ని దక్కించుకోవాలని ఉద్దేశంతో అడ్డదారులు తొక్కుతూ ప్రజలను మరో మారు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు.



## ఎమ్మెల్యే పైళ్ళ గెలుపును ఎవరు ఆపలేరు రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మమతా నరేందర్ రెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పనుమటి మమతా నరేందర్ రెడ్డి మోడల్ ఈవీఎం ద్వారా కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేకూరి భారతమ్మ గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు చేగూరి జంగయ్య, రాజమల్లు,బాల నరసింహ,దినేష్ రెడ్డి, చేగూరి నరసింహ, యాదగిరి,కొండల్ రెడ్డి, జహంగీర్,స్వామి, ముత్యాలు,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత ను వినిపిస్తున్నారు... ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 25... సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రజల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ను ప్రజలు వినిపిస్తున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. సీతాఫల్ మండి డివిజన్ లో ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆయన నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర చిలకలగూడ గాంధీ స్టాచు నుండి మొదలై భవాని నగర్, అన్న నగర్, కింది బస్తి, మహిళార్ గడ్డ, సీతాఫల్మండి మీదుగా జరిగింది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు .తనను అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, కరీముద్దీన్, రవిశంకర్, ధర్మేందర్, వాయిదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## కుంభం గెలుపు కొరకై ఇంటింటా ప్రచారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ మండల నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి శనివారం ఉదయం మోడల్ ఈవీఎం ద్వారా చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన బాలస్వామి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జానీ మండల ఎన్ ఎస్ యు ఉపాధ్యక్షులు బద్దం మచ్చ గిరి జంగం శంకరయ్య సిరికొండ జాంగిర్ పల్లివాడ రమేష్ దంతూరి శంకరయ్య శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మరియు ప్రస్తుత నకిరేకల్ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చెయ్యడం జరిగింది. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించిందని మలిదశ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు అన్నారు, గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ పాలన చేయడం వలన రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉన్నదని తెలిపారు. పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఎంతో ఆర్థికంగా ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు రైతు బంధు రైతు భీమా వంటి పథకాలతో సాగును పండగల మార్చారన్నారు. సీఎం కేసీఆర్ అన్ని సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి అందిస్తున్నారని తెలియజేశారు. ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000 రూపాయలు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేయబడతాయని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా కార్యక్రమాన్ని కూడా ఎన్నికల తర్వాత ప్రారంభిస్తామని తెలియజేశారు. ప్రచారంలో మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి గౌడ్ పాల్గొని ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుకొని పోయేందుకు వచ్చారని అలాంటి వాళ్లను నమ్మి ఓటేస్తే నకిరేకల్ ప్రజల పరిస్థితి అదో గతే అవుతుందని అన్నారు మన మధ్యన ఉండే నాయకుడు చిరుమర్తి లింగయ్య అని అలాంటి వాళ్లకు అవకాశం ఇవ్వాలన్నారు ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రజలు చిరుమర్తి లింగయ్య గారి కారు గుర్తుకే మా ఓటు వేస్తామని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్నపాల శ్రీను, గుత్తా యువసేన కార్యదర్శి ఉయ్యాల నరేష్, పాకాల దినేష్, రూపాని భిక్షం, రూపని యాదయ్య, దుబ్బ గోపాల్, మందుగల కుమార్, బోయ స్వామి, మర్రి యాదయ్య, రొయ్య వెంకయ్య, పల్లపు రాములు, వసుకుల స్వామి, బోయ వెంకన్న, రూపని నరసింహ, నడింపల్లి గోపాలు, మర్రి అశోక్, పల్లపు రామకృష్ణ, లక్ష్మీ నరసింహ, వెంకటేష్, మధు, మల్లేష్, గోపాల్ రమేష్ శ్రీను శ్రీశైలం ఎల్లయ్య యాదయ్య నరేష్ మహేష్, పాకాల బచ్చయ్య, అనంతుల శంకరయ్య, గంగపుర%శీ% వెంకన్న, ఏర్పుల యాదయ్య, టిఆర్ఎస్ యూత్ నాయకులు, యువజన నాయకులు, సీనియర్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.



## జాతీయ న్యాయ దినోత్సవంలో న్యాయ విజ్ఞాన సదస్సు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన న్యాయమూర్తి టి మాధవ

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో వెంకటాపూ ర్ మండలం లోని జవహర్ నగర్ కస్తూరిబా గాంధి బాలికల విద్యాల యంలో జాతీయ న్యాయ దినోత్సవంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి. మాధవి కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ అధికార సంస్థ ములుగు హాజరయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్, 26 న భారతదేశంలో ఈ పండుగ ను జరుపుకుంటాము. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. అందుకే భారత రాజ్యాం గానికి విశిష్టమైన స్థానం ఉంది. భారత రాజ్యాంగమును ప్రతీ ఒక్కరూ గౌరవించాలి అని ఈ సందర్భంగా తెలిపారు. భారత రాజ్యాంగం భారతదేశ అత్యున్నత చట్టం.రాజ్యాంగ ప్రవేశికను అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన పెంచాలని పేర్కొన్నా రు. విద్యార్థులకు వివిధ చట్టాలపై సంక్షిప్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో భారత రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె. సౌఖ్య అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్. వేణుగోపాల చారి,మేకల మహేందర్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, జె.ఓంకార్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్,ములుగు డి. సంజీవ లీగల్ ఆఫీసర్ ములుగు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ సరిత. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మనిషిగా నన్ను ఆదరించండి. ప్రచారంలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ,నవంబర్ :- 25 (వార్త మిర్రర్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా పనిచేస్తున్నానని ప్రజల మనిషిగా నన్ను గుర్తించి ఆదరించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు శనివారం మిర్యాలగూడ మండలంలోని గూగులోతు తండా, మైసమ్మ కుంట, వాటర్ ట్యాంక్ తండా, చిల్లాపురం, కుంట కింద తండా, ఐలపురం, వేంకటాద్రి పాలెం, లంచ్ వేంకటాద్రి పాలెం, లావుడి తండా, తుంగపహాడ్, జప్తి వీరప్ప గూడెం, బల్లు నాయక్ తండా అన్నారం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎత్తున ఎదురొచ్చి హారతులు పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు పనిచేసే నాయకుని ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఎన్నికల్లో సునామీల తీర్పు రాబోతుందని చెప్పారు తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు టిఆర్ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆరోపించారు సేవ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం చేసినందుకు చూస్తున్నాడని వార్డును అభివృద్ధి చేయని నాయకుడు ఎమ్మెల్యేగా ఏం పని చేస్తాడని విమర్శించారు డబ్బు బలంతో గెలవాలని చూస్తున్న నాయకులను ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు తన గెలుపును ఎవరు ఆపలేరని వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి అధిక మెజారితో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్,మంగా రెడ్డి, బాబు నాయక్ ఆయా గ్రామాల కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్ధిదారులకు అందిస్తాం కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం బ్రహ్మరథం పట్టిన బ్రహ్మణవెల్లంల ప్రచారంలో

నార్కెట్పల్లి వార్త మిర్రర్:నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవినే రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి మన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆనాడు బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కు ఇక్కడికి తెచ్చింది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభివృద్ధి కోసమే పార్టీ మారిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒక గుంటకు కూడ బ్రాహ్మణవెల్లంల నీరు ఎందుకు అందిచలేదు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు డబుల్ బెడ్ ఇండ్లులను ఈ గ్రామంలో 150 పూర్తి చేశాం, కానీ ఈ 5 సంవత్సరంలో కనీసం వాటిని పంపకం చేయాలేదు 3 సార్లు టిక్కెట్ ఇప్పించి, 2 సార్లు గెలిపిస్తే కోమటిరెడ్డి బ్రదర్స్ పైన నే విమర్శలు చేస్తుండు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అమ్ముడుపోయిన పైసలతో సీసాలతో వస్తాడు వారికి తగ్గిన బుద్ధి చెప్పాలి రాష్ట్రంలో మార్పు రావలి అన్ని కోరుకుంటున్నారు రావలి కాంగ్రెస్ కావాలి కాంగ్రెస్ అన్ని ప్రజలు కోరుకుంటున్నారు బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు ఒక్కటే సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్ధిదారులకు అందిస్తాం కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో ఈ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి అనిల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి చేశాడు మళ్లి గెలుస్తాడు



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 25 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల,సమావేశంలో సంగెం గ్రామ శాఖ అధ్యక్షులు ఉండాడి వెంకటేశం మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ 60 సంవత్సరాలు పరిపాలించి రైతులకు ఎలాంటి మేలు చేయకపోగా కరెంటు కష్టాలు ఉండేవి ట్రాన్స్ఫార్లు పేలుపోయేది మోటార్లు కాలిపోయేది రైతులు పెట్టిన వరి పంట సగం ఎండిపోయేది రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునేది గ్రామాలలో వర్షాకాలంలో బురద నీళ్లతో నడవలేని పరిస్థితి ఉండేది ప్రజలు కాంగ్రెస్ పరిపాలనలో ఇబ్బందుల పాలైనాము ఎలాంటి సంక్షేమ పథకాలు లేవు ప్రజలను రైతులను పట్టించుకునే నాధులే లేరు ఎలాంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు కానీ కేసీఆర్ ప్రభుత్వంలో పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మన నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో 90 శాతం సిసి రోడ్లు కంప్లీట్ చేశారు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను అభివృద్ధిలో మెరుగు పరుస్తున్నారు మన ఎమ్మెల్యే సొంత నిధులతోఎంతోమందికి ఆర్థిక సహాయం చేసినారు నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తి నిజాయితీగల మనిషి ప్రజల కోసం పనిచేసే మంచి మనిషి దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో సంక్షేమ పథకాలలో ముందు ఉంది దేశం మన రాష్ట్రాన్ని అనుసరిస్తుంది కావున పైళ్ళ శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.




## మోదీతోనే మేము తెలంగాణాలో బీసీ సీఎం కావాల్సిందే బీజేపీకే మా మద్దతు - దాసు సురేష్ అధ్యక్షులు-బీసీ రాజ్యాధికార సమితి

తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామన్న ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శనివారం హైదర్ గూడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. ప్రధాన పార్టీలన్నింటి కంటే ఎక్కువగా బీసీలకు 36 సీట్లు ఇవ్వడమే కాక, అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తామన్న బిజెపిని గెలిపించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ సాకారం కాలేదన్నారు. సకల జనులకు, సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం నేటికీ అందని ద్రాక్ష లాగానే మిగిలిందన్నారు. తెచ్చుకున్న తెలంగాణ లో బీసీలకు అన్యాయమే జరిగిందని వాపోయారు. చట్టసభల్లో అడుగుపెట్టినప్పుడే బీసీల తలరాతలు మారుతాయి అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అడుగుజాడల్లో బీసీ రాజ్యాధికారాన్ని తెచ్చుకుందామని దాసు సురేష్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీని ఇటీవల కలిసినప్పుడు ఈ సమస్యల గురించి వివరించామని ఆయన సావధానంగా విన్నారని తెలిపారు. ఢిల్లీకి రావాలని ప్రధాని మోదీ సూచించినట్లు దాసు సురేష్ చెప్పారు. రేపటినుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ జిల్లా, నియోజకవర్గ నాయకులను కలుస్తూ ఉమ్మడి పది జిల్లాలలో సభలు సమావేశాలు నిర్వహిస్తామని, బీజేపీ అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా నిలుస్తామన్నారు.. మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, కార్యదర్శి మిర్యాల శ్రీలత, రాష్ట్ర కమిటీ సభ్యులు బలరాం, రాష్ట్ర యువజన కన్వీనర్ మడత కిషోర్ పాల్గొన్నారు.



## నేడు ములుగుకు రానున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25.బిజేపి పార్టీ ములుగు నియోజక వర్గ అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 163 జాతీయ రహదారి పక్కన సాధన హై స్కూల్ ముందు నిర్వహిస్తున్న బిజెపి సభకు 1: 30 నిమిషాలకు హాజరుకానున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా . ఈ సభలో కార్యకర్తను ఉద్దేశించి బిజెపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని , బిజెపి అభ్యర్థి అజ్మీర ప్రహల్లాద్ గెలుపు కోసం ఆయన ఇక్కడ ప్రసంగించ నున్నారు అని బిజేపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ తెలిపారు.



## బర్రె లెక్క కు మద్దతుగా ఓయూ నుంచి తరలి వెళ్లిన విద్యార్థులు.. ప్రొఫెసర్లు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25.. బర్రె లెక్కకు మద్దతుగా ఉస్మానియా యూనివర్సిటీ నుంచి విద్యార్థి సంఘాల నేతలు ప్రొఫెసర్లు తరలి వెళ్లారు.నిరుద్యోగుల పోరాటానికి జెంక కుండా,బెంకకుండా ఎన్నికల రంగంలో ధైర్యంగా నిలబడి కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్క (శిరీష ) కు మద్దతు ప్రకటిస్తూ...సామాజిక తత్వ వేత్త ప్రపంచ మేధావి ప్రొ. కంచె ఐలయ్య, ఓయూ విద్యార్థి సంఘాలు-ఓయూ జేఏసీ-నిరుద్యోగ జేఏసీ, డా.నలిగంటి శరత్ చమార్, కొల్లూరి భరత్ ,కొల్లూరి సత్తయ్య,జంగిలి దర్శన్,ప్రొ. ప్రభంజన్ యాదవ్, గార్ల సమక్షంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుండి కొల్లాపూర్ నియోజకవర్గానికి వెహికిల్స్ కాన్వాయ్ ప్రచార యాత్ర కు వెళ్ళింది. కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ విద్యార్థి నాయకులు కాసర్ల మధుసూదన్, ఎవిజయేందర్, ప్రశాంత్,చిన్నా,సమీర్,యువరాజ్,అంజలి,శ్వేతా తదితరులు పాల్గొన్నారు.మరియు ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు,ప్రజా ఉద్యమకారులు,మేధావులు,ప్రొఫెసర్లు,మహిళ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులతోనే బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలానికి చెందిన వివిధ గ్రామాల జై హనుమాన్ పూసల సంఘం వారు దాదాపు 300 కుటుంబాలు శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లోకి చేయడం జరిగింది.ఆ సంఘం అధ్యక్షులు తన్నీరు అమరేందర్ మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభివృద్ధి పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులం అయి బి ఆర్ స్ పార్టీ లోకి చేరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జడల ఆది మల్లయ్య , కూరేళ్ళ లింగస్వామి , పొన్నం లక్ష్మయ్య కౌన్సిలర్లు జిట్ట బొందయ్య,సిలివేరు శేఖర్, కోనేటి ఎల్లయ్య, పాల్గొన్నవారు శేని ఉపేందర్ ,కంచు కొమ్ముల కృష్ణ, పసుపులేటి రాములు, గుండ్లపల్లి నరసింహ, గుండ్లపల్లి సత్యనారాయణ, పసుపులేటి శ్రీను, కావేటి సతీష్,గోరెంట్ల సత్యనారాయణ, గుండ్లపల్లి కవిత, బంగారమ్మ ,లక్ష్మమ్మ,సైదమ్మ,హంస మారమ్మ మరియు కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 25 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ లోని రాందాస్ పల్లి ,చింతపల్లి గూడ మంగళపల్లి, సాయబ్ గూడ , గ్రామాలలో రోడ్ షో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎంకెఆర్ ఫౌండేషన్ ద్వారా1068 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, కొంగరకలాన్ లో ఫాక్స్ ఖాన్ కంపెనీలో త్వరలో యువతీ యువకులకు 10 నుండి 20,000 మందికి ఉద్యోగలు దొరుకుతాయని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులతో పాటు నిరుపేదలకు 120 గజాల ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూములు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికార%శీ% లో కి వచ్చిన తర్వాత 1200 రూపాయల సిలిండర్ మార్చి నెలలో 400 రూపాయలకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వికలాంగులకు 6000 రూపాయలు అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు మున్సిపాలిటీ లో అభివృద్ధి చేశాం అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు క్యామ మల్లేష్ , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , దండెం రాంరెడ్డి వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## చెర్వుగట్టు కు పాదయాత్రగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య .మరో సారి ఎమ్మెల్యే గా నకిరేకల్.గడ్డ మీద విజయ కేతనం ఎగురవేయలని చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి ఆధ్వర్యంలో 7వ వార్డ్ ఇందిరా నగర్ యూత్ విభాగం మరియు మైనార్టీ సోదరులు నాయకులు చిట్యాల నుండి చెర్వుగట్టు వరకు పాదయాత్ర చేపట్టి విజయవంతం చేసుకొని యుత్ సభ్యులు మాట్లాడుతూ నకిరేకల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగాలి అంటే నకిరేకల్ గడ్డ మీద చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు 30వ తేదీ నకిరేకల్ ప్రజలు చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు



## బిఆర్ఎస్ ను వీడిన మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

### సీతక్క గెలుపు కోసం కృషి చేస్తా బాదం ప్రవీణ్

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25.ములుగు జిల్లా నియోజకవర్గంలో భారాసకు భారీ షాక్ తగిలింది. హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ లతోపాటు ఆ పార్టీ నాయకులు, యువ నాయకులు కొంతమంది నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో బిఆర్ఎస్ పార్టీని వీడి బాదం ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సీతక్క గెలుపు కోసం కృషి చేస్తానని ఆమె సేవే ఆమెకు బలమని, ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ దొరకదని,తను కరోనా సమయం లో వరదల సమయంలో పలు విధాల ప్రజలకు అండగా ఉండి వారికి భరోసా ఇచ్చిందని బాదం ప్రవీణ్ అన్నారు. బానిసత్వం విడనాడి యువత చైతన్య వంతులు కావాలని ఉద్యమాల గడ్డపై సమ్మక్క సారక్కల ఆశీర్వాదంతో ఆదివాసి ప్రాంత బిడ్డ అయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి అనసూయ సీతక్కను ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి సీతక్క ను గెలిపిస్తే ముఖ్యమంత్రి అయిన ఆశ్చర్యపోనవసరం లేదనీ అన్నారు. ఆమె ప్రజలకు కరోనా సమయంలో,వరదల సమయంలో ప్రజల వెంటే ఉండి ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకొచ్చి భరోసా ఇచ్చారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీతక్కను ఓడించడానికి సుమారు 200 కోట్లకు పైగా డబ్బు సంచు లతో మద్యం బాటిల్లతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, డబ్బులను, మద్యాన్ని విచ్చల విడిగా పంచుతున్నారని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ వాళ్లు ఇచ్చే డబ్బులు మన కష్టార్జిత సొమ్మేనని వాటిని తీసుకొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ పార్టీకి దిమ్మతిరిగేలా గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలనేదే దయానంద్ గౌడ్ ఆకాంక్ష

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 25 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కోహెడ, ఉమర్ఖాన్ గూడ (సంఘీనగర్) లలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బీజేపి అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అమలు చేస్తామని, మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు, ఉజ్వల లభిదారులకు ఏడాదికి ఫ్రీగా 4 గ్యాస్ సిలిండర్లు, రైతులకు వరి పంటకు క్వింటాల్కు మద్దతు ధరపై వెయ్యి రూపాయల బోనస్, రైతులకు పాలిచ్చే ఆవును ఉచితంగా అందిస్తామని ఇప్పటికే బీజేపి మానిఫెస్టోలో ప్రకటించామని తెలిపారు. సమాన్య ప్రజల సంక్షేమాన్ని అభివృద్దిని దృష్టిలో ఉంచుకొని నరేంద్రమోడి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇప్పుడు మనం బిజేపికి ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఇబ్రహింపట్నంలో కబ్జాదారుల భరతం పట్టాలంటే బిజేపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రెడ్డి, నిట్టు శ్రీశైలం యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర మహేష్, కౌన్సిలర్ శ్రీలతా అనిల్ కుమార్, నల్ల మల్లారెడ్డి, నల్ల బాల్ రెడ్డి, తూళ్ల సుధాకర్, వనమాల లక్ష్మారెడ్డి, బండారు దానయ్య, దానిష్, ఆయా గ్రామాల ప్రజలు దితరులు పాల్గొన్నారు.



## ఈవీయంలో గుర్తు సవరించాలని వినతి

నకిరేకల్ వార్త మిర్రర్:నార్కట్ పల్లి:నకిరేకల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ఈవీయం బ్యాలెట్ నమూనా పేపర్ లో మన టీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పురం సంతోష్ కుమార్ సీరియల్ నెంబర్ ఏనిమిదిలో ఆయన నెంబర్ ఇరవై మూడు గుర్తులాళ్లో నా డోల్లి(పల్లకి) గుర్తు చిన్నగా,పలుచని కలర్ లో ఉన్నదని అసహనం వ్యక్తం చేస్తూ నకిరేకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ కు మెమొరాండం లో తన గుర్తు అన్ని గుర్తులతో సమానంగా గుర్తు పెద్దగా రంగు చిక్కగా మంచిగా కనిపించే విధంగా ఉండాలని కోరుతూ ఇవ్వటం జరిగింది.ఆయన వెంట ఎమ్మెల్యే అభ్యర్థి ఏజెంట్లు పాల్గొన్నారు.



## వేముల వీరేశం కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలోని 102 బూత్ నందు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఇంటింటికి తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం నీ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వాములకు అన్నదాతగా నిలిచిన వందనపు శేఖర్, రజిని దంపతులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వందనపు శేఖర్ రజిని దంపతులు శనివారం రోజున అయ్యప్ప స్వాములకు వారి పెళ్లి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వాములకు వారి చేతుల మీదుగా దీక్షని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుస్వామి సోమనబోయిన ఐలయ్య యాదవ్, జనగాం శీను, జలంధర్ మారుతి, అంజి,పవన్,మని తదితరులు పాల్గొన్నారు



## యాదవులు,కురుమలు కూసుకుంట్లకే మద్దతు

### యాదవ సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు గుండె బోయిన అయోధ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో యాదవ కురుమ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు జక్కలి విక్రమ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి జిల్లా అఖిల భారత యాదవ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ అలాగే చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ విచ్చేసి కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నామని అన్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని మునుగోడు అభ్యర్థిగా బలపరిచిన కారు గుర్తుకు ఓటు వేయాలని తీర్మానం చేశారు..మునుగోడు నియోజకవర్గంలో యాదవులంతా కూసుకుంట్లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు...ఈ కార్యక్రమంలో నాంపల్లి అధ్యక్షులు రామ్మోహన్ యాదవ్,వంగూరి శ్రీశైలం,పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త యాదవ్,యాదయ్య, చందు, బీరప్ప, బచ్చనబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి మల్లారెడ్డి పై సుప్రీంకోర్టులో కేసు నమోదు

### సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్

### సుప్రీంలో కేసు నమోదు

### డైరీ నంబరు 48915/2023 కేసు నమోదు

### నవంబర్ 30న విచారణకు అవకాశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్, నవంబర్25:మంత్రి చామకూరు మాల్లారెడ్డి పై సుప్రీంకోర్టులో కేసు నమోదైంది.మంత్రి మాల్లారెడ్డి తప్పుడు ఎన్నికల అఫిడవిట్ పై రిటర్నింగ్ అధికారి నిర్ణయం,హైకోర్టు ఆదేశాల మేరకు రాంపల్లి గ్రామానికి చెందిన కందాడి అంజిరెడ్డి సుప్రీంకోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ మేరకు మంత్రి మాల్లారెడ్డి కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.వివరాల్లోకి వెళితే మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ఉన్న మాల్లారెడ్డి గతంలో ఎంపీగా,ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో తాజాగా సమర్పించిన అఫిడవిట్ లో అతని విద్యార్హతలను, వయసు,ఆస్తుల వివరాలను తప్పుగా నమోదు చేసి ప్రతిసారి మంత్రి మాల్లారెడ్డి ఓటర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేస్తూ మల్లారెడ్డి తప్పుడు అఫిడవిట్ పై రిటర్నింగ్ అధికారి ఎదుట కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.కానీ రిటర్నింగ్ అధికారి మల్లారెడ్డి నామినేషన్ తిరస్కరించకపోగా కనీసం ప్రజాప్రతినిధ్య చట్టం -1951 లోని సెక్షన్ 125 (ఎ) ప్రకారం చర్యలు కూడా తీసుకోనందున రిటర్నింగ్ అధికారి పై సెక్షన్ 28ఎ ప్రకారం చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ను కోరారు.అక్కడ కూడా ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోనందున కొద్దిరోజుల కిందట అంజిరెడ్డి తెలంగాణ హై కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.అయితే అంజిరెడ్డి రిట్ పిటిషన్ పై తీర్పునిస్తూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని హైకోర్టు సూచించింది. హైకోర్టు తీర్పుపై అంజిరెడ్డి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు.ఆ కేసు డైరీ నంబరు 48915 ఆఫ్ 2023గా నమోదయ్యింది.ఎన్నికలు నవంబర్ 30వ తేదీన ఉన్నందున మంత్రి మల్లారెడ్డి వయసు, చదువుకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వాలని,ఇది అత్యవసర కేసుగా విచారించి సుప్రీం కోర్టును విజ్ఞప్తి చేస్తామని అంజిరెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 30వ తేదీ లోపే కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది.అయితే తప్పుడు అఫిడవిట్ పై ఇప్పటికే మీడియా సాక్షిగా మాల్లారెడ్డి కూడా ఒప్పుకున్న నేపథ్యంలో ఎన్నికల అనంతరం కూడా మల్లారెడ్డి పై చర్యలు తప్పవని నియోజకవర్గ పరిధిలో జోరుగా ప్రచారం జరుగుతోంది.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన దండు మల్కాపూర్ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ సభ్యులు

చౌటుప్పల్,వార్త మిర్రర్:చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషన్అసోషియేషన్ సంఘ అధ్యక్షుడు, అసోసియేషన్ సభ్యులు చౌటుప్పల్జడ్.పి.టి.సి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులుపబ్బు రాజు గౌడ్, సీనియర్ నాయకులు చిలుకూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల రాజు గౌడ్ సమక్షంలోఅసోసియేషన్ అధ్యక్షుడు కందాటి జంగారెడ్డి, అసోసియేషన్సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో చామట్ల రాంబాబు,మీసాల దాసు , ఎల్లంకి దిలీప్ చారి, సత్యబోయిన మల్లేష్ కలగోని వెంకటేష్ గౌడ్,చామట్ల మహేష్, మీసాల సురేష్, షేక్ హాజి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ లో చేరిన కేశవపురం ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి ప్రవీణ్

నడిగూడెం, నవంబర్ 25, వార్తమిర్రర్:మండలంలోని కేశవా పురం గ్రామానికి చెందినమాజీ ఉప సర్పంచ్బిఆర్ఎస్ నాయకులు గుజ్జర్లపూడి ప్రవీణ్ కుమార్ తో పాటు దారా చంద్రయ్య మాజీ వార్డ్ మెంబర్లు ఇటికాల పద్మ,పచ్చిగోళ్ళ భారతమ్మ,మిర్యాల లింగయ్య, దున్న విజయ్, రత్నవరం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ మిర్యాల గురుస్వామి, గుండు సీతారాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి ఎన్నికల ప్రచారంలో భాగంగా కేశవపురం గ్రామంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కటికల పుల్లయ్య ఉప సర్పంచ్ అనంతుల ఉపేందర్ నాయకులు బండారు అంజయ్య తుమ్మల సుబ్బారావు గుజ్జర్లపూడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతుల పాలిట శత్రువులు

## అభివృద్ధి కి పట్టం కట్టండి బీఆర్ఎస్ ను ఆదరించండి

## మహేశ్వరం మండలం లో ఎన్నికల ప్రచారం

## నిర్వహించిన విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 25 : రైతులకు రైతుబంధు నిధులను ఇవ్వకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడంతో రైతులకు న్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు మహేశ్వరం మండలం లోని రావిర్యాల, మోహబ్బత్ నగర్, కే. సి. తండా, మహేశ్వరం, తుక్కుగూడ గ్రామాలలో జరిగిన రోడ్ షో లలో మంత్రి ప్రసంగించారు. తెలంగాణలో కర్ణాటక మోడల్ అమలు చేస్తామని పేర్కొంటూ రైతులకు మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నా. కేవలం మూడు గంటలు రైతులకు చాలని అవమానపరచడం కాంగ్రెస్ పార్టీకి తగదని మంత్రి పేర్కొన్నారు. అవసరమైతే రైతులు 10 ఎచ్ పి మోటార్లు బిగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఉచిత సలహాలు ఇస్తున్నారని విమర్శించారు. మరో వైపు కేంద్రంలోని బీజేపీ సర్కారు మోటార్లకు మీటర్లు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేసిందని, మీటర్లు పెట్టకపోతే రాష్ట్రానికి రావాల్సిన నిధులకు కోత పెడుతామని బెదిరించిందని, అయినా మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సీఎం కేసీఆర్ తెగేసి చెప్పారని మంత్రి వివరించారు. దేశంలో మోటార్లకు మీటర్లు పెట్టని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. తెలంగాణలో మోటార్లకు మీటర్లు పెట్టకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన 25 వేల కోట్ల రూపాయల నిధులను నిలిపివేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనడాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో రూ.25 వేల కోట్ల నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హతే లేదని అన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టమని బీజేపీ సర్కారు ఒత్తిడి చేసిందని మేము చెబుతుంటే.. లేదు లేదు తమ ప్రభుత్వం ఆ మాటే అనలేదని తెలంగాణ బీజేపీ నేతలు అదరగొట్టింద్రని చెప్పారు. సీఎం కేసీఆర్రైతుల పక్షపాతి అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో కూడా మోటార్లకు మీటర్లు పెట్టారని, ఒకవేళ కాంగ్రెస్ గెలిచినా రాష్ట్రంలో రైతుల మోటార్లకు మీటర్లు పెడుతారని అన్నారు. పొరపాటున కూడా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయవద్దని కోరారు. అభివృద్ధి సంక్షేమ రంగాల్లో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో నిలపాలని ప్రజల్ని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్నికల్లో ఇస్తున్న హామీలను కూడా తప్పని సరిగా నెరవేరుస్తుందని పేర్కొన్నారు.



## పలు గ్రామాల్లో కొప్పుల హరిదీప్ రెడ్డి

## బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

## కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో కెహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత మరియు బీఆరెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు మొదుగుంట,పల్లెపహడ్, పారుపల్లి, ఖప్రాయిపల్లి, మొదుగుబావిగూడెం,పుల్లయిగూడెం, తుక్కాపురం, పోతిరెడ్డిపల్లి, సర్వేపల్లి,రాయిపల్లి గ్రామాల్లో గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించి ప్రస్తుత పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి ఒక్క బీఆరెస్ పార్టీ సైనికులు అందరూ కష్టపడి ఆత్మకూరు (ఎం) మండలంలో అన్ని గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోంగిడి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశం గౌడ్, పారుపల్లి సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, పల్లెపహడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కాలె మల్లేష్, కోరటికల్ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కాంబోజు భాగ్యశ్రీ భాను ప్రకాష్, బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గణగాని మాధవి మల్లేశం గౌడ్, పుల్లయి గూడెం సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి, తుక్కాపురం మాజీ సర్పంచ్ చిక్కిరి రవి, సామ బుచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల నరసింహా, సర్వపల్లి సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మేడి వెంకటేష్, మాజీ సర్పంచ్ దంతూరి వెంకటేష్, రాయిపల్లి సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల మల్లేష్,బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు పేదల సేవకుడు బీర్ల ఐలయ్య ను గెలిపించండి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం విజయభేరి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, సిపిఐ జిల్లా అధ్యక్షుడు గోదా శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.ఈ సభలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమెంధర్ గౌడ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.కాగా ఈ బహిరంగ సభలో సుమారు 75,000 వేల మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలేరులో 50వేల మెజార్టీతో బీర్ల ఐలయ్యని గెలిపించాలని రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు ప్రజల ను కోరారు.



## మొర్పిరాల గ్రామంలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెసు పార్టీ నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొర్పిరాల గ్రామంలో శనివారం రోజు కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తీరుగుతూ కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఆలేరు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను గడపగడపకు కలుస్తు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ నాయకులు కోమిరెల్లి నర్సిరెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, తదితర నాయకులు, పాల్గొన్నారు.




## చౌటుప్పల్ పత్రిక సమావేశంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : శనివారం రోజు మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ పట్టణంలో పత్రిక సమావేశంలో బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే గారు చిట్ చాట్ మునుగోడు నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలకు విజ్ఞప్తి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం, కాంట్రాక్టు కొరకు అమ్ముడుపోయే రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పండి, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కోమటిరెడ్డి సోదరుల శని వదిలేయండి, బలహీనవర్గాలతో ఆడుకుంటున్న రాజగోపాల్ రెడ్డి, బలహీన వర్గాలను రాజకీయంగా అణిచివేయడం వారి ధ్యేయం భువనగిరి పార్లమెంటు పరిధిలో అన్ని బిఆర్ఎస్ స్థానాలు గెలుస్తున్నాయి. ఆలేరు నియోజకవర్గంలో బీ ఆర్ఎస్ పార్టీ మెజార్టీతో గెలుస్తుంది. అందరు కారు గుర్తుకు ఓటు వెయ్యండి కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం గా చూద్దాం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ అన్నారు.



## ప్రతి నోట ఒకటే మాటకారు

## గుర్తుకే మన ఓటు అంటున్న ఆత్మకూర్ ప్రజలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ ప్రచారం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలంలో 282 బూత్ లో ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీ ఆర్ స్ పార్టీ అధికారంలోకి వస్తే కెసిఆర్ భీమా ప్రతీ ఇంటికి ధీమా రూ.5,00,000 భీమాతెలంగాణ అన్నపూర్ణ ప్రతీ ఇంటికి సన్న బియ్యం రేషన్ కార్డ్ ఉన్న వాళ్లకి ఆసరా పెన్షన్ 5000 సంవత్సరానికి 500 పెంపు వికలాంగుల పెన్షన్ రూ 6000 5,35,000 కుటుంబాలు కు లబ్ధి. 2024 లో 5000 మరుసటి సంవత్సరం నుంచి ప్రతి యేట 300 పెంపు రైతు బంధు ఏకరానికి 16,000 ప్రతి సంవత్సరము పెంపు తెలంగాణ సౌభాగ్యలక్ష్మి స్కీం మహిళలకు గౌరవ బృతి నెలకి 3000 బీపీఎల్ కార్డ్ ఉన్న అర్హులు అర్హులైన మహిళలకు మరియు అందరూ వర్కింగ్ జర్నలిస్ట్ కి 500 కె వంట గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ భీమా ని కెసిఆర్ ఆరోగ్య రక్ష గా మార్పు రూ15,00,000 , తెల్ల రేషన్ కార్డ్ ఉన్న వారికి ఆరోగ్య భిమా కింద రూ,, 5,00,000 అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని గ్రామంలో ఇంటి ఇంటి కి తిరిగి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్ కుమార్, మండల మహిళ అధ్యక్షురాలు తవిటి పద్మ , మండల మహిళ కార్యదర్శి తవిటి లక్ష్మీ,సీనియర్ నాయకులు,మజ్జిగ రాంబాబు, సోలిపురం ఉపేందర్ రెడ్డి, గందమల్ల జగన్,ఎలిమినేటి పుల్లయ్య,పంజల మల్లయ్య, యూత్ నాయకులు గట్టు విశాల్, కొండపల్లి సాంబ, గందమల్ల వినోద్, కొమ్మరాజుల నాగరాజు,మహిళ నాయకులు మజ్జిగ రజిత, కోలా యధాలక్ష్మి, కోలా శిరీష, తవిటి అనసూర్య , అరుణ తదితరులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## లిబీర్ల గెలుపుకు ఇంటింటా ప్రచారం చేస్తున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో శనివారం రోజు కాంగ్రెస్ టీడీపీ సీపీఐ పార్టీలు బలపరిచిన ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఆత్మకూరు గ్రామ 280 బూత్ లో ఇంటింటా ప్రచారం చేస్తున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ . అధికారంలోకి వస్తె కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో ప్రజలకు వివరించడం జరుగుతుంది. ప్రచారంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం, మజ్జిగ బీరయ్య, కనకయ్య, యాస వెంకట్ రెడ్డి,ఎద్దు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, యెలగందుల శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, తొండల అనిల్ కుమార్, యాస సుభాష్ రెడ్డి, లోడి మహేష్, గుండెగానీ కిరణ్, కోరే మహేష్, చేపూరి సాయి సోమేశ్వర్, దిగోజు భరత్, ఉగ్గే ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగంటి- దేవరాజు



పోచంపల్లి, వార్త మిర్రర్ :పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అమనగంటి దేవరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలనికాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,యువతకు ఉద్యోగాలు లేవు, ప్రజలకు కొత్త రేషన్ కార్డులు లేవు,ఈ బీఆర్ఎస్ అవినీతి పాలన నుండి తెలంగాణను కాపాడుకోవాలని,ఇళ్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానన్న తెలంగాణ సర్కార్ మాటలకు మాత్రమే పరిమితం అయింది, పది సంవత్సరాల కాలంలో ఒక లక్ష ఇండ్లను కూడా కట్టించలేని ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ సర్కార్ లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లక్షలాది మందికి ఇళ్లు నిర్మించడం జరిగిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,ఈ రాక్షస పాలన అంతం అయ్యి ఇందిరమ్మ పాలన కావాలి కాంగ్రెస్ రావాలి అన్నారు.




## తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ

## గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం రోజు ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తీరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కోమిరెల్లి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గొడ్డటి శ్రీను, కౌకుంట్ల మదుసూధన్ రెడ్డి, తుమ్మల శ్రావణ్ రెడ్డి, బొంత మల్లేషం, బట్టు వీరయ్య, నోముల సురెందర్ రెడ్డి, కోన్న నవీన్,కోన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కాటమయ్య పండుగ ఉత్సవాలలో

## పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దిరెడ్డి గూడెంలో కాటమయ్య పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. కాటమయ్య పండుగ సందర్భంగా పూజలు నిర్వహించి కాటమయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. వీరితోపాటు గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి: MLA

## యాదయ్యకు మద్దతుగా లారీ ఓనర్స్ అసోసియేషన్

శంకర్ పల్లి నవంబర్ 25:(వార్త మిర్రర్ న్యూస్): మున్సిపల్ పరిధి %దీ=ూ% పార్టీ %మీూూ% అభ్యర్థి కాలే యాదయ్యకు మద్దతుగా %ఇజవీ%, లారి ఓనర్స్ అసోసియేషన్ కమిటి సభ్యులను స్థానిక నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కారు గుర్తుకే ఓటేసి మూడోసారి యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అద్యక్షుడు వాసుదేవ్ కన్న, రఘునందన్ రెడ్డి ఉన్నారు



## ఇంటింటా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్ లో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించగా ఈకార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించి మహిళలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాల నుండి కెసిఆర్ పరిపాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ విసుకు చెందారని కెసిఆర్ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి రెండు పర్యాయలుగా అధికారం ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని పేద ప్రజలకు ఇల్లు ఇవ్వలేదు ఖాళీ స్థలం ఉన్న వాళ్లకు ఇల్లు నిర్మాణం చేసుకొనుటకొరకు ఆర్థిక సహాయం చేయలేదు విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వకుండా 2018 ఎన్నికలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016/-? ఇస్తానన్న మాట నేటికీ అమలు కాలేదని వయోవృద్ధులు వితంతువులు, వికలాంగులకు అన్ని అర్హతలు కలిగి ఉన్నా కూడా ఆసరా పెన్షన్లు ఇవ్వలేదు. గత ఏడు సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని ఇలా చెప్పుకుంటూ పోతే పేద దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ ఒక్కరికి అయినా దళిత బంధు బీసీ బంధు ఇవ్వలేదు. ఈప్రాంతంలో గతంలో ఇందిరా గాంధీ భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల చొప్పున భూమి ఇస్తే ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వం అట్టి భూమిని లాక్కొని ఆ స్థలంలో టిఆర్ఎస్ పార్టీ భవనం కట్టారు. భూములు కోల్పోయిన కుటుంబాలు రోడ్డు పాలు కావడం జరిగింది. ఈప్రాంత యువకులు చదువుకొని ఉద్యోగాలు రాక ఆటో డ్రైవర్ గా పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. శేఖర్ రెడ్డి స్థానికేతరుడు కాబట్టి ఇక్కడివి సమస్యలు పూర్తిస్థాయిలో అతనికి తెలియదు. అవగాహన లేదు. పనులు చేయించడంలో ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి విఫలం చెందాడు. కావున రెండు పర్యాయాలు శేఖర్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. ఈసారి నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి. అందరూ ఈ నెల 30వ తారీఖున చేయి గుర్తు మీద ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే అట్టి పథకాలను ప్రారంభిస్తామని అట్టి పథకాల ద్వారా పేద దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు లబ్ధి చేకూతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సిపిఐ పార్టీ నాయకుడు ఏశల అశోక్, టిడిపి పార్టీ నాయకులు బచ్చు శ్రీనివాస్, బీఎస్పీ పార్టీ నాయకుడు బండారు రవివర్ధన్, వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకుడు కరకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్, వార్డు నాయకులు దర్గాయి హరి ప్రసాద్, కొల్లూరు రాజు, బర్రె నరేందర్, గోపి బాబు, కొండమడుగు రాము, నర్సింగరావు, ఈశ్వర్ బాబు, పోకల నాగరాజు, నువ్వుల రాజు, తోట మహేందర్, పట్నం వేణు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన 185 బూత్ సభ్యుడు ఆమనగంటి శంకర్



పోచంపల్లి, వార్త మిర్రర్:పోచంపల్లి మండల ధర్మారెడ్డి పల్లి గ్రామంలో185 బూత్ సభ్యుడు ఆమనగంటి శంకర్ఇంటింటికి తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు(ఎం)మండలంలో నేడు బిఆర్ఎస్ అభ్యర్థి రెండవ విడత ప్రచారం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో నేడు (తేదీ :26-11-2023 ఆదివారం రోజు) ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామాల వారిగా ప్రచార వివరాలు:1.రహీంఖాన్ పేట ఉదయం 9:00 2.కప్రయపల్లి ఉదయం 10:003.మోదుగుబాయిగూడెం ఉదయం 11:00 4.తుర్కల రేపక ఉదయం 12:00 5.ఉప్పలపహాడ్ మధ్యాన్నం 1:006.పారుపల్లి మద్యాన్నం 2:00 (భోజన విరామం)7.పల్లెపహాడ్ సాయ0త్రం 4:00 8.ఇప్పల్లా సాయంత్రం 5:00 9.పోతిరెడ్డిపల్లి సాయంత్రం 6:0010.కొరటికల్ రాత్రి 7:00 గంటలకు11.రేగులకుంట రాత్రి 8:00 గంటలకు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రచారం ఉన్నది. కావున అన్ని గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాలా భాధ్యులు యువజన, విద్యార్థి, మహిళ నాయకులు,బీ ఆర్ స్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు అందరూ తప్పకుండా హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి రిటర్నింగ్ అధికారి చెన్నయ్య

మిర్యాలగూడ, నవంబర్ 25:-( వార్త మిర్రర్ )ిిిిిిి ఈ నెల30న జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో అతి జాగ్రత్తగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి. చెన్నయ్య కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో అదర్ పోలింగ్ ఆఫీసర్స్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికలను బాధ్యతయుతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం కళాశాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట మిర్యాలగూడ, మాడ్గులపల్లి తహశీల్దార్లు హరిబాబు, ఎండి. జామీరుద్దిన్, డిప్యూటీ తహసీల్దార్లు హాజీ షరిఫ్, కల్పన, ఎస్ఎ జానిషరీఫ్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి. కోటయ్యలు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా పది సంవత్సరాల నుంచి నిరుద్యోగులను గాలికి వదిలేసిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్టార్ కంపెనీయర్ తీన్మార్ మల్లన్న (నవీన్) మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓడిపోయిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధికారులతో కేటీఆర్ కుమ్మక్కై ఫలితాలను తారుమారుచేసిన నీచమైన చరిత్ర అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి విద్యా, వైద్యం, ఉద్యోగులను గాలికొదిలేసిందని, ఇంకొక్కసారి బీఆర్ఎస్ కు అధికారం ఇస్తే మన ఒంటి పైన బట్టలను కూడా ఉంచదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అడ్డ అని ఇక్కడ మల్రెడ్డి రంగారెడ్డి 50 వేల మెజారిటీతో గెలువబోతున్నాడని తెలిపారు. ఎన్నికల అప్పుడే కనిపించే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నికలు ముగిసిన తర్వాత పేకాట ఆడే వ్యక్తి అని అన్నారు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేస్తే మీ నియోజకవర్గానికే చెడ్డ పేరు వస్తుందని అన్నారు. అనంతరం మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి అడుగడుగునా భూకబ్జాలకు పాల్పడ్డారని అన్నారు. నియోజవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, మర్రి నిరంజన్ రెడ్డి, లక్ష్మీపతి, ఈసీ శేఖర్ మామ, చిలుక మనసుందన్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్ల హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోషికే ఐలయ్య, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నక్క శివలింగం గౌడ్, బండారి బాలరాజ్, కంబాలపల్లి ధనరాజ్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నక్క శేఖర్ యాదవ్, హనుమంత్ గౌడ్, మూడవత్ మోహన్ నాయక్, సభావాట్ దేశనాయక్, రాగ్యా నాయక్, రాజు నాయక్, మంగళ నాయక్, మంగ్య నాయక్, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. సభకు రేవంత్ రెడ్డి రాకపోవడంతో నిరాశ చెందిన కార్యకర్తలు...... తుర్కయంజాల్ మున్సిపాలిటీలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాకపోవడంతో నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందారు. 11 గంటలకు సభ ప్రారంభ%శీ% కాగా నాయకులు ప్రసంగాలు మొదలుపెట్టి రేవంత్ రెడ్డి వస్తున్నారని నాయకులలో జోష్ ను పెంచారు. సాయంత్రం 6 గంటల వరకు రేవంత్ రెడ్డి సభకు రావకపోవడంతో నాయకులు, కార్యకర్తలు నిరాశ చెంది వెను తిరిగారు.

## బూటకపు సర్వేలు నమ్మకండి బిజెపి జిల్లా నాయకులు మన్నెం మల్లారెడ్డి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 25 : యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు మన్నెం మల్లారెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో బూటకపు సర్వేలు నమ్మకండి.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే.. ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు ముందు కూడా ఇలాగే పోటీ ప్రధానంగా సమాజ్ వాది పార్టీ, బిఎస్పీ పార్టీల మధ్యే అని తప్పుడు ప్రచారం చేశాయి మీడియా, బిజెపి వ్యతిరేక సంస్థలు చివరికి ఏం జరిగింది. ఆ రెండు పార్టీల అడ్రస్ లు గల్లంతాయ్యాయి.. బిజెపి భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది.. ఇక్కడ అలాంటి ప్రయత్నమే చెస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు జాకీలు పెట్టి లేపే కుట్రలు జరుగుతున్నాయి. నేనొక్కడినే ఓటు వేస్తే బిజెపి గెలుస్తుందా? బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా నేను ఓటు వేస్తేనే, నా ఒక్క ఓటుతోనే బిజెపి తప్పక గెలుస్తుంది. ధర్మానికి రక్షణ దొరుకుతుంది. అని నమ్మండి.జై బిజెపి.. జై భారత్ మాతా..అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మన్నెం మల్లారెడ్డి తెలిపారు.



## సారంగాపూర్ మండలం బిజెపిలో భారీగా చేరికలు

వార్త మిర్రర్ రాయికల్/ సారంగాపూర్ ప్రతినిధి నవంబర్ 25జగిత్యాల నియోజకవర్గ సారంగాపూర్ మండల రంగాపేట గ్రామానికి చెందిన 20 మంది యువకులు, పెంబట్లలో మేడ బుడగజంగానికి చెందిన 50 మంది యువకులు , మహిళలు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి , సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు దీటి వెంకటేష్, వంగపల్లి పవన్ ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు, భోగ ప్రవీణ్.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్,యువమోర్చా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్,భారతీయ జనతా పార్టీ నాయకులు డా. భోగ ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం, కార్యకర్తలు చంద అరుణ్ , మరియు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న పోలీసు సిబ్బంది

శంకర్ పల్లి నవంబర్ 25 :( వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది శనివారం రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ లోని కలెక్టర్ కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నవంబర్ 30న ప్రతి ఒక్కరు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు పిలుపు ఇచ్చారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును నమోదు చేశారు



## బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25..బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఎర్రగుంట లో గడపగడపకు బొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటింటికి మేనిఫెస్టోను అందజేస్తూ టిఆర్ఎస్ లో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుంట బూత్ నంబర్ 206 ఇంచార్జ్ జంగం అశోక్, బిక్షపతి, ఆశన్న, వాసు, భారతమ్మ, పద్మ, మహేష్, రాజు, అనిల్ ,దీపక్, మల్లేష్ యాదగిరి, ప్రశాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి: ఆడపడుచులంతా చేవెళ్లలో చేయిని గెలిపియండి

శంకర్ పల్లి నవంబర్ 25: ( వార్త మిర్రర్ న్యూస్): ఆడపడుచులంతా చేవెళ్ల గడ్డపై చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి జ్యోతి భీమ్ భరత్ విజ్ఞప్తి చేశారు. శనివారం శంకర్ పల్లి మం. పరిధి వివిధ గ్రామాల మహిళలను జ్యోతి కలిసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. పేదల పార్టీ కాంగ్రెస్ అని ఆమె పేర్కొన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి ఉన్నారు.



## శంకర్‌పల్లి: ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తాం: ఉదయ్ మోహన్ రెడ్డి

శంకర్ పల్లి నవంబర్ 25 :( వార్త మిర్రర్ న్యూస్ ): రాష్ట్రంలో, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం శంకర్పల్లి పట్టణ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల వివరాలను వారు ప్రజలకు వివరించారు. చేవెళ్ల గడ్డపై భీమ్ భరత్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు



## పనిచేసే ప్రభుత్వానికి అండగ ఉండండి

### ఐదేళ్లకొక్కసారి ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే వారిని ఓటుతో బుద్ధి చెప్పండి

తుక్కుగూడ వార్త మిర్రర్ నవంబర్ 25 : తుక్కుగూడ మున్సిపాలిటీలో రావిర్యాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిమహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి కామెంట్స్.లిఅభివృద్ధికి పట్టం కట్టండి... బిఆర్ఎస్ ను ఆదరించండి.అభివృద్ధి పట్టకుండా,ఐదేళ్లకొక్కసారి ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే వారిని ఓటుతో బుద్ధి చెప్పండి...ఎల్లవేళలా మీతో ఉండే వారిని బలపర్చండి....రానున్న కాలంలో తుక్కుగూడ ప్రాంతం మరో హైటెక్ సిటీ గా మారబోతుంది.6600 కోట్లతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు....ఈ ప్రాంతం దశ,దిశ ఉహాలకందని విధంగా మారనుంది.ఇప్పటికే 52 కంపెనీలు రాగా,ఫ్యాక్స్ కాన్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు.లిఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని సబితమ్మ విజ్ఞప్తి చేసారు.మహిళలకు వంటింటి కష్టాలు తెచ్చి గ్యాస్ ధరను 1200 రూపాయలు చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం.బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే 400 రూపాయలకే గ్యాస్ సీలిండర్...ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ప్రతి మహిళ వంటింట్లో గ్యాస్ బండకు దండం పెట్టి పోలింగ్ స్టేషన్లో కారు గుర్తుకు ఓటువేయండి.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర బీజేపీ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటెలా చేసిన బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.నియోజకవర్గములో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.రంగారెడ్డి జిల్లా నేడు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించింది అంటే,జిల్లాలో 100 కోట్లకు ఎకరా భూమి ధర పలుకుతుంది అంటే,పరిశ్రమల స్వర్గ ధామంగా మారింది అంటే అందులో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కృషి ఎంతో ఉందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు.మహేశ్వరం నియోజకవర్గములో వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు.కందుకూరు మండలంలో మెడికల్ కళాశాల,450 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ జలల్ల లక్మయ్య బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కొండమల్లేపల్లిలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం

కొండ మల్లేపల్లి నవంబర్ 25 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపును కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది కార్యకర్తలతో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్, జక్కల గూడెం, పచర్ల బాయి లలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంధం సురేష్,పట్టణ అధ్యక్షులు యం.ఏ. ఖైసర్ ఖాన్, మాజీ సర్పంచ్ ముత్యాలు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్,కోట్ల జగదీశ్, బోడిగె శంకర్,నీలం శ్రీనివాస్, చుండూరు వెంకటేశ్వర్లు,వస్కుల బక్కలయ్య,అందుగుల లింగయ్య,చిలువేరు స్వామి నందీశ్వర్,తోటపల్లి వెంకటయ్య,కోట్ల వెంకటయ్య,చిన్న మారయ్య,వరికుప్పల శ్రీను,కందుల వెంకట్ రెడ్డి, బూడిద మల్లేష్, జేజాల రఘుమారెడ్డి, పగిల్ల శోభన్ బాబు,పట్టణ మహిళా అధ్యక్షురాలు తోటపల్లి కలమ్మ సిపిఐ నాయకులు వశ్య,తిరందాసు మహేష్,పర్వతం కొండల్, పురుషోత్తం,బొడ్డుపల్లి వేణు పాల్గొన్నారు.



## కెసిఆర్ అవినీతి పాలనను తరిమికొట్టండి

### కె ఎల్ అర్ కు మద్ధతుగా టిపిసిసి

### స్టార్ క్యాంపేనేర్ తీన్మార్ మల్లన ప్రచారం

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 25 : ఈ రోజు కందుకూరు మండలంలోని పలు గ్రామాలలో కేఎల్ఆర్ గారికి మద్దతుగా టిపిసిసి స్టార్ క్యాంపైనర్ తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతు లక్షల కోట్లు దోచుకున్న చరిత్ర కేసీఆర్ కుటుంబానిది.. ఈ అవినీతి పాలనను తరిమికొడదాం.. సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు



## బిఆర్ఎస్ రవీంద్ర కుమార్ కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

### చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ

చందంపేట నవంబర్ 25 వార్త మిర్రర్ :చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్ లో చందంపేట ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు కెసిఆర్ 9 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం ఇంత జరిగింది దళితులు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టి సంక్షేమ పథకాలు దళితులకు ఉపయోగపడే విధంగా ఉన్నవి కాబట్టి దళితుల కోసం దళితలకు బంధు ఇచ్చి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే కావున చందంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న మన మాదిగలు రవీంద్ర కుమార్ కి గెలిపించుట కొరకు మాదిగలంతా కలసికట్టుగా కంకణం కట్టుకొని పనిచేసి ప్రతి కార్యకర్తలను రేపు జరగబోయే ఈనెల 30వ తారీఖున ఎమ్మెల్యే అభ్యర్థి రామవత్ రవీంద్ర కుమార్ కారు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖలు నాగిళ్ల రాఘవేందర్ జినుకుంట్ల వినోద్ గుద్దేటి నాగార్జున మహేందర్ వెంకటయ్య శేఖర్ రాజు సిద్ధార్థ ప్రవీణ్ చిన్న తదితరులు పాల్గొన్నారు..





## తెలంగాణ ఎన్నికల్లో మరోసారి కారు జోరు

### స్పష్టమైన మెజారిటీతో గాదరి కిషోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం:

మోత్కూర్ వార్త మిర్రర్ నవంబర్ 25 మోత్కూరు మున్సిపాలిటీ: ఆరవ వ బూత్ కన్వీనర్ మొరిగాల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా తుంగతుర్తి ఎం ఎల్ ఏ అభ్యర్థి . గాదరి కిషోర్ కుమార్ మోత్కూర్ మున్సిపాలిటీకి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనుల గురించి, అలాగే నవంబర్ 30వ తేదీన జరగభోయే సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి బి ఆర్ ఎస్ ఎం ఎల్ ఏ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ని ప్రచారంలో పాల్గొని తెలంగాణలో సంక్షేమ పథకాలు కెసిఆర్ కిట్టు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా వంటి పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందిందని భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తున్నారని మీడియాతో వివరించారు . ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి జిల్లా నాయకురాలు పసల విజయ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కనుకు రాజు, మోత్కూర్ మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు మొరిగాల శ్రీను, చుక్క అశోక్,వారితో పాటు బి ఆర్ ఎస్ నాయకులు రాము, సాయిని మంగమ్మ, కూరెళ్ల సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కెఎల్అర్ ను గెలిపించండి అభివృద్ధికి పట్టం కట్టండి

వార్త మిర్రర్ నవంబర్ 25 : ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్అర్ )గారికి మద్దతుగా రామకృష్ణ పురం డివిజన్ వాసవి కాలనీ%ఽ% హరిపురి కాలనీ %ఽ% లక్ష్మి నగర్%ఽ% యాదవ్ నగర్ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని కోరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం,అక్బర్, పపీ రెడ్డి కళ్యాణ్ యాదవ్,నాభి,ఇస్మాయిల్,పింటు, సలీం, అలీ, శ్రీశైలం, జాంగిర్, విప్లవ రెడ్డి, నగేష్, నిర్మలా రెడ్డి,రేణుక, స్వరూప, లక్ష్మి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరు తమ ఓటును

## నిర్భయంగా వినియోగించుకోవాలి : సిఐ శివప్రసాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 25(వార్త మిర్రర్): పినపాక మండలం, పినపాక గ్రామంలోని గ్రామ యువతకు ఓటింగ్ నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని ఏడూల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ సిఐ శివప్రసాద్ ,ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని,ఓటు హక్కును వినియోగించుకోవడం తమ బాధ్యతగా గుర్తించి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. తద్వారా గ్రామాభివృద్ధి ,దేశాభివృద్ధి త్వరితగతిన జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి వివాదాలకు పోకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సమయంలో రాజకీయ వివాదాలు లేకుండా ముందుకు సాగాలని ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తాయని కానీ గ్రామంలో ఉన్న మీరందరూ ఐక్యతతో ఒకరితో ఒకరు వివాదాలు లేకుండా చక్కటి సమన్వయంతో ముందుకు సాగాలని , రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని పరస్పర దూషణలు ఇతర వివాదాల జోలికి పోయి అల్లర్లు సృష్టిస్తే 30 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తమ భవిష్యత్తును కేసుల రూపంలో ఇబ్బందులకు గురి చేసుకోవద్దని గ్రామ ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శివప్రసాద్ ,ఎస్ఐ సతీష్ , స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు ,పోలీస్ స్టేషన్ సిబ్బంది,గ్రామ యువత, పాల్గొన్నారు.



## అందెల కు మద్దతు తెలిపిన రాష్ట్ర బిసి సంగమ్ నాయకులు

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందాల శ్రీరామ్ యాదవ్ కు మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ మద్దతును తెలిపారు. రాష్ట్రంలో బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహేశ్వరి నియోజకవర్గ బీసీ అభ్యర్థి అందాల శ్రీరాములు గెలుపుకు గతంలో కొందరు ఓసి సామాజిక వర్గానికి చెందిన వారందరూ ఏకమై అభ్యర్థి గెలుపును నిల్పగా ఈసారి బీసీలంతా ఏకమై వారికి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు, ఎప్పటికైనా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రంలో బీసీల అందరిని ఏకమై 95% ఉన్న బీసీలు ఏకతాటిపైకి రావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు,ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం శాఖ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, జాతీయ కార్యదర్శి పి.సుధాకర్ ముదిరాజ్, విద్యార్థి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రామకృష్ణ, మహేశ్వరం నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం నాయకులు వివిధ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## టవర్ ఎక్కి ఆత్మహత్యా

## యత్నానికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2525-11-2023 మధ్యాహ్న సమయంలో రాయికల్ పట్టణం ఇందిరా నగర్ కి చెందిన గోగుల శివ(45) అనే వ్యక్తి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గల టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగించగా అతని పై కేసు నమోదు చేయ చేయడమైందని రాయికల్ ఎస్సై అజయ్



## బిజేపి పార్టీ సంక్షేమ పథకాలే లాలూ నాయక్ గెలిపిస్తాయి

పీ ఏ పల్లి నవంబర్ 25 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలం వద్దిపట్ల గ్రామంలోని భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలునాయ ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లా పై భారతీయ జనతా పార్టీ కాషాయం జెండా ఎగురుతుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టో లో సంవత్సరానికి ఉచితంగా 3 సిలిండర్, పుట్టిన ఆడబిడ్డ కు రెండు లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయడం, వరి క్వింటాల్ కి 2200/–ఉన్నదానికి 3,100/–ఒక రూపాయి, ఉచిత విద్య వైద్యం పూర్తిగా అందిస్తారని ఆయన తెలిపారు. వద్దిపట్ల గ్రామంలోని పడమటి తండాలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లాలునాయక్ సమక్షంలో 300 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు..దేశంలో నరేంద్ర మోడీ బిజెపి సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరినట్లుతెలిపారు దేవరకొండ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రజలు లాలు నాయక్ కి బ్రహ్మరథం పడుతున్నారు.



## చిలుకల గూడ లో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ రోడ్ షో

### బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణిని గెలిపించాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25... బిజెపి ఆధ్వర్యంలో చిలకలగూడ, సీతాఫల్మండి లో నిర్వహించిన రోడ్ షోలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ హాజరయ్యారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి ని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన రోడ్ షో లో బిజెపి జాతీయ అధ్యక్ష్యులు జేపీ నడ్డా పాల్గొని మాట్లాడుతూ అన్ని రకాల ప్రజలను విస్మరించిన సీఎం కేసీఆర్ ను గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బిజెపి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు.చిలుకల గూడ లో ప్రారంభమయిన రోడ్ షో వారసీ గూడ శివాజీ విగ్రహం వరకు కొనసాగింది.డప్పు, నృత్యాలు,కోలాటం తో జేపీ నడ్డకు ఘన స్వాగతం పలికారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షో లో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.



## సకల జనుల సౌభాగ్య తెలంగాణనే బిజెపి ధ్యేయం

### బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

### వెంటనే సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితం

### బీజేపీ పార్టీకి ఓటు వేసి

### గెలిపించాల్సిందిగా కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగా శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25గడప గడపకు ప్రచారంలో భాగంగా రాయికల్ మండలంలోని కిష్టంపేట, కొత్తపేట, మంత్యా నాయక్ తండా,చింతలూరు, బోర్నపల్లి, తట్లవాయి, కట్కాపూర్ గ్రామాల్లో పర్యటించి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగా శ్రావణి.ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ..మన తెలంగాణ సమగ్రాభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ సుస్థిరమైన పురగతి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో సానుకూలమైన మార్పు కోసం అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ అన్ని రకాలుగా అండగా నిలుస్తోందిగ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం పంపించిన నిధులను దారి మళ్ళించి రాష్ట్ర ప్రభుత్వం వారి అవసరాలకు ఉపయోగించి ఈరోజు కేంద్రం నుండి నిధులు ఇవ్వడం లేదు అని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం అమల్లో వచ్చిన వెంటనే నాలుగు సిలిండర్లు సంవత్సరానికి ఉచితంగా అందిస్తామని.నవజాతి బాలికలపై రెండు లక్షల లబ్ది చేకూరాలని ఫిక్స్ డిపాజిట్ కూడా చేస్తామని, డిగ్రీ పిజీ విద్యార్థులకు ఉచిత ల్యాప్ టాప్స్ ని అందించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేలా కృషి చేస్తామన్నారుఅదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు ఉచిత పంట బీమాను మరియు రైతులకు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూపాయలు 2500 ఇన్పూట్ అసిస్టెంట్ ని కూడా అందజేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, మండల అధ్యక్షులు అన్నవేణి వేణు, పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఎంపిటిసి ఆకుల మహేష్, లక్ష్మీనారాయణ, గంగాధర్, బూత్ అధ్యక్షుడు అధ్యక్షులు కోటే రాధాకృష్ణ, నరసయ్య, వెంకటేష్, మల్యాల వెంకటేష్, ఎస్టి మోర్చా తిరుపతి నాయక్,ముంజం సాయి, రాకేష్, గంగాధర్,శేఖర్, సత్యం, ప్రభాకర్, భూమేష్, ఆడెపు సురేష్ ఆవుల రాజశేఖర్, సిరిపురం సురేష్, గాజంగి విష్ణు, బోగ హరికృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

నేరేడు గోమ్ము నవంబర్ 25 వార్త మిర్రర్ నేరేడు గోమ్ము మండలంలో పందిరి గుండు తండా గ్రామపంచాయతీ ఇంద్రావత్ తండలో ఇంద్రావత్ సోమ్లు శనివారం నాడు తండాలో వ్యవసాయ పొలంలో పశువులను మేపుతుండగా ప్రమాదవశాత్తు మేస్తు పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలో ట్రాన్స్ ఫారం కు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మరణించిన ఆవు విలువ సుమారుగా 30 వేల రూపాయలని బాధితులు తెలిపారు.

# ఎవరి నోట విన్న మళ్ళీ బీ ఆర్ఎస్ సర్కారే అంటోన్న పబ్లిక్

- మునుగోడులో హ్యాట్రిక్ విజయం కూసుకుంట్ల దే
- ఒకవైపు చేరికలు, మరొకవైపు మరొకవైపు ఎన్నికల ప్రచారం
- బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపిన మునుగోడు ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల
- నారాయణపురం మండలంలోని రాచకొండ, కడీల భాయి తండా, తుంబాయి తండా, వెంకం భాయి తండా, గంగ మూల తండా, పల్లగట్టు తండా ,వాచ్ఛ తండా, కడప గంటి తం,డా బోటిమీది తండా, కోతులాపురం, మహ్మదాబాద్, చిమిర్యాల, కంకణాలగూడెం, గుడిమల్కాపురంలలో ప్రభాకర్ రెడ్డి సుడిగాలి ఎన్నికల ప్రచారం











వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం : ఒకవైపు పర్యటనలు మరొకవైపు బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలతో క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని స్థానిక ఎమ్మెల్యే, మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నింపారు . శుక్రవారం నాడు నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి కి అన్ని గ్రామాల ప్రజలు ముఖ్యంగా మహిళలు బతుకమ్మలు కోలాటాలు బోనాలతో స్వాగతం పలికారు. అనంతరం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గానికి తాను ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నానని చెప్పారు. అదే క్రమంలో నారాయణపురం మండల బిడ్డగా నారాయణపురం మండలానికి సేవ చేయాలన్న తపన కసి తనలో ఉన్నదన్నారు. అందుకే అన్ని గ్రామాలను స్వయం సమృద్ధిగా అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు విద్యుత్ వెలుగులు కమ్యూనిటీ హాళ్లు ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని ఆయన వివరించారు. పేదింటి బిడ్డ పెళ్లి కి లక్ష రూపాయలు కల్లా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న ఒకే ఒక్క ప్రభుత్వం మన బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన తెలియజేశారు. ముసలి వాళ్ళ ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా వారికి కుటుంబంలో భరోసానిచ్చే విధంగా వారి అవసరాలు వారే తీర్చుకునే విధంగా ఆసరా పింఛన్ పథకాన్ని 2000 రూపాయలతో వారిని ఆదుకునే ప్రయత్నం చేశామని వివరించారు... మళ్ళీ తాను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఆసరా పింఛన్లు ఐదువేల రూపాయలకు పెరుగుతాయని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం మహిళలను, పేద ప్రజలను పట్టించుకోకుండా వంట పనులకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ ను 400 నుండి 1200 రూపాయలు పెంచి ప్రజల మీద భారం మోపారు. మళ్లీ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ 400 రూపాయలకే మహిళలకు సిలిండర్ ను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొనడం జరిగింది... మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి స్వయం సమృద్ధి సాధించడానికి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి వారికి సౌభాగ్య లక్ష్మి కింద 3000 రూపాయలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు అని తెలిపారు... అనంతరం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి ఐదు లక్షల బీమా కేసీఆర్ ధీమా పథకాన్ని కూడా రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మన బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ ప్రతి తెల్లరేషన్ కార్డు దారునికి అందజేస్తామని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ద్వారా ఎన్నో వేల మందిని ఆదుకున్నట్లు ఆయన ప్రకటించారు... అన్ని వేళల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ఎల్లప్పుడు తనను ఏ విధంగా కలిసిన పరిష్కారం దిశగా చొరవలు చూపుతున్నానని అందరికీ అందుబాటులో ఉండుకుంటూ ప్రతి ఒక్కరికి జవాబుదారితనంతో పనిచేస్తున్నానని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వివరించారు... కాబట్టి కాంట్రాక్టుల కోసం పార్టీలు మారి పార్టీల నైతికతను దెబ్బతీసే రాజగోపాల్ రెడ్డి లాంటి నీచుడికి బుద్ధి చెప్పి మునుగోడు ప్రజలను చైతన్యాన్ని చూపించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసమే జీవిస్తున్న తనకు ఇంకొకసారి అవకాశం ఇచ్చి మునుగోడును ప్రగతి పథంలో ముందుకు నడిపించే అవకాశాన్ని తనకు ఇవ్వాలని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు.

# తెలంగాణ ఎన్నికల్లో కారు జోరు

## గాదరి కిషోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం






మోత్కూర్ - వార్త మిర్రర్ : మోత్కూరు మున్సిపాలిటీ: ఆరవ వ బూత్ కన్వీనర్ మొరిగాల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా తుంగతుర్తి ఎం ఎల్ ఏ అభ్యర్థి . గాదరి కిషోర్ కుమార్ మోత్కూర్ మున్సిపాలిటీకి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనుల గురించి, అలాగే నవంబర్ 30వ తేదీన జరగభోయే సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి బి ఆర్ ఎస్ ఎం ఎల్ ఏ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ని ప్రచారంలో పాల్గొని తెలంగాణలో సంక్షేమ పథకాలు కెసిఆర్ కిట్టు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా వంటి పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందిందని భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తున్నారని మీడియాతో వివరించారు . ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి జిల్లా నాయకురాలు పసల విజయ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కనుకు రాజు, మోత్కూర్ మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు మొరిగాల శ్రీను, చుక్క అశోక్,వారితో పాటు బి ఆర్ ఎస్ నాయకులు రాము, సాయిని మంగమ్మ, కూరెళ్ల సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కహానీల కాంగ్రెస్ వద్దు కష్టపడే కేసీఆర్ ముద్దు

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

బచ్చన్నపేట వార్త మిర్రర్ నవంబర్ 25: ఎన్నికల అప్పుడు వచ్చి కహానీలు చెప్పే కాంగ్రెస్ ను నమ్మవద్దని కష్టపడి పనిచేసే కెసిఆర్ వెంట నడవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ బారాస ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు తో కలిసి హరీష్ రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి నిర్విరామంగా కొనసాగుతతున్నాయని అన్నారు. మహిళలకు వితంతువులకు నేత గీత కార్మికులకు వికలాంగులకు అందిస్తున్న పెన్షన్లతో వారు ఆత్మాభిమానంతో జీవిస్తున్నారని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేస్తే గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



## అవినీతి పాలనను అంతమొందించాలి

మందమర్రి, నవంబర్ 25,వార్త మిర్రర్:- రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ అరాచక అవినీతి పాలనను అంతమొందించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజా, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి లు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వారు పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. కాగా పట్టణంలోని మూడో వార్డు ఎస్వీ టెంపుల్ ఏరియాలో వారు మాట్లాడుతూ,రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనపై,స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ పై తీవ్ర విమర్శలు చేశారు.నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల బతుకులు బాగుపడాలన్న, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వార్డు లోని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు, ప్రలోభాలు గురి చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా తాము ఉంటామని హామీ ఇస్తూ, బిఆర్ఎస్ భయభ్రాంతులకు తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

### మంచిర్యాల డిసిపి రాంనాథ్ కేకన్.. బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య

మందమర్రి, నవంబర్ 25,వార్త మిర్రర్:- జరగనున్న సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా, స్వేచ్ఛాయిత వాతావరణంలో నిర్వహించుకోవాలని మంచిర్యాల డిసిపి రాంనాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య లు పిలుపునిచ్చారు. మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం సిఆర్పిఎఫ్, సివిల్ ఫోర్స్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా,ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి రాంనాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు మ.ఈ సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం సమీపంలోని సిఐఎస్ఎఫ్ బ్యారక్ నుండి మార్కెట్ ఏరియా మీదుగా రైల్వే స్టేషన్ వరకు 45మంది సిఆర్పిఎఫ్,20మంది సివిల్ ఫోర్స్ సిబ్బందితో ఫ్లాగ్ మార్క్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీసులపై ప్రజలకు భద్రత భావం కలిగించేలా రెండు కిలోమీటర్ల వరకు ఫ్లాగ్ నిర్వహించామని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు,భయభ్రాంతులకు లొంగకుండా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. పట్టణ ఎస్ఐ చంద్రకుమార్, సిఆర్పిఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

మందమర్రి,నవంబర్ 25, వార్త మిర్రర్:- పట్టణంలోని అన్ని వార్డులలో శనివారం సైతం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 18వ వార్డులో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ ప్రభుత్వమే నన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే 400 రూపాయలకు గ్యాస్, ప్రతి పేద మహిళలకు 3వేల రూపాయలు, ప్రతి ఇంటికి ఐదు లక్షల భీమా అమలు చేస్తుందని వివరించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని, వారివి ఆచరణ సాధ్యం కానీ హామీలు అని ఆరోపించారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో గోడ పత్రికను విడుదల చేసిన రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య

వార్త మిర్రర్ జడ్చర్ల : జీవో నెంబర్ నలబై ఆరు వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత మేలుకో అనే గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కత్తెర కృష్ణయ్య మాట్లాడుతూ. జీవో నెంబర్ నలబై ఆరు ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందా దీనివలన గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎక్కువ మార్కులు సంపాదించిన ఫలితం లేకుండా పోతుందని ఈ జీవో రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, వర్తించదా రాజకీయంగా మీకు ఒక న్యాయం నిరుద్యోగులకు ఒక న్యాయమా బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇదేనా మీరు నిరుద్యోగులకు చేసే న్యాయం మీరు మా మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎంపీగా పోటీ చేస్తే గెలిపించడం మా తప్ప ఆరోజు మీకు గుర్తుకు రాలేదా ఏ జిల్లా వాళ్ళు ఆ జిల్లాలనే పోటీ చేయాలనే నిబంధన ఉంటే బాగుండునని మరి ఇప్పటికైనా ఇలాంటి జీవోలు తీసుకొచ్చి ఏ జిల్లా నాయకులకు ఆ జిల్లాలోని రాజకీయంగా పోటీ చేసే అవకాశం కల్పించే జీవోలు తీసుకురండి లేకపోతే నిరుద్యోగులు మిమ్మల్ని క్షమించరు మీ పార్టీని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని



అధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గోనెల రమేష్, వనపర్తి రమణ, శ్యాంసుందర్ రెడ్డి, జాకీర్,నరసింహ, జాకీర్,ప్రశాంత్, అబ్దుల్లా, రాఘవేందర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## విజయవాడ కనకదుర్గ దేవాలయం చైర్మన్ పై దాడిని ఖండించిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం

### దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలలో వెనకబాటుకు లోనైన సగర (ఉప్పర) కులానికి చెందిన విజయవాడ శ్రీ కనకదుర్గ దేవాలయం బోర్డ్ ఛైర్మెన్ శ్రీ కర్నాటి రాంబాబు సగర గారిపై జరిగిన దాడిని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దొంగ చాటున దాడి చేయడం పిరికిపందల చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. దేవాలయం బోర్డ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దుర్గ గుడిని అభివృద్ధి పరచాలని నిరంతరం పరితపిస్తున్న నాయకుడు కర్నాటి రాంబాబు సగర అని అన్నారు. పారదర్శకంగా పనిచేస్తున్న వ్యక్తిపై ఓర్వలేక ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడడం ఒక పిరికిపంద చర్య అని ఆయన అన్నారు. రాజకీయంగా ఎదగకుండా కుట్రలో భాగంగానే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అలాంటి దుశ్చర్యలకు పాల్పడితే మాత్రం ఎంతటి వారినైనా తెలుగు రాష్ట్రాలలో ఉన్న సగర జాతి వదిలిపెట్టదని హెచ్చరించారు. దోషులు ఎంతటివారైనా వారిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాంబాబు సగర కు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. గాయపడిన రాంబాబు సగర కనకదుర్గమ్మ కరుణాకటాక్షాలతో త్వరగా కోలుకోవాలని శేఖర్ సగర ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్‌లోకి భారీ వలసలు

### ప్రతి ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలి

### డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి



రాజాపూర్ (వార్త మిర్రర్ నవంబర్ 25) : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువనేత చించోడు అభిమన్యు రెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ కండువా చేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించిన డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్. శనివారం ఈ మేరకు రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు దాదాపు యాభై మంది బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని, ప్రతి ఓటరు తమ ఓటు అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని పేదల కోసమే ప్రతి సంక్షేమ పథకం అమలు చేసిన ఘనత పార్టీకి దక్కుతుందని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, యువనేత అభిమన్యు రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కప్పేరి బచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# టిబి నిర్ధారణ క్యాంపును సద్వినియోగం చేసుకోండి





మందమర్రి, నవంబర్ 25,వార్త మిర్రర్:- పట్టణ పిహెచ్సిలో నవంబర్ 27న మొబైల్ వ్యాన్ టిబి నిర్ధారణ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి క్యాంపును ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ శనివారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో వ్యాధి తీవ్రత ఉన్న మండలాల్లో ఇటువంటి మొబైల్ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, జ్వరం రావడం, బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్నవారందరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. వార్డు, సమీప గ్రామాల నుండి వ్యాధి లక్షణాలు ఉన్నవారు క్యాంపులో నిర్వహించు ఎక్స్ రే, సిబినాట్ తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని సూచించారు.



## 68.70 పోలింగ్ శాతం నమోదు..

జైపూర్: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల వరకూ 68.70 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. 6 గంటల తర్వాత క్యూలో ఉన్నవారికి ఓటింగ్‌కు వీలు కల్పించడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. 200 అసెంబ్లీ స్థానాలకు గాను 199 అసెంబ్లీ స్థానాల్లో శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలు కాగా, ఒకటి, రెండు రాళ్లు రువ్వుకున్న సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్టు అధికారులు వెల్లడించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 1862 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా, 5 కోట్ల 29 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఈసారి 22 లక్షల 61 వేల మందికి ఓటు హక్కు లభించింది. 3 లక్షల మంది ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 51,890 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,74,000 మంది ప్రభుత్వ సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహించగా, 1,71,000 మంది పోలీసు, భద్రతా సిబ్బంది మోహరించారు. ఈసారి ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, బీజేపీ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింగ్ సింగ్ డోటస్రా, విధాన సభ స్పీకర్, కాంగ్రెస్ నేత సీపీ జోషి తదితర హేమాహేమీలు ఉన్నారు. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయ.



# కాంగ్రెస్‌కే ఆర్పిఐ మద్దతు

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ బాబు

మందమర్రి, నవంబర్ 25,వార్త మిర్రర్:- రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆలిండియా రిపబ్లికన్ పార్టీ(ఆర్పిఐ)సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ బాబు తెలిపారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఆయన నేషనల్ అట్రాసిటీస్ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్పిఐ పురాతన పార్టీ అని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తే స్థాపించబడినదని తెలిపారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గడి, దొరల పాలన కొనసాగిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే, మంత్రులకు సైతం విలువలేదని అన్ని ప్రభుత్వ విభాగాలలో వారికే పనులు జరగడం లేదన్నారు. కాంగ్రెస్ హయాలోనే ప్రజలకు అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల పునాదుల పైన బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని, ప్రజల బతుకులు మార్పు రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, మార్పు కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. బిఆర్ఎస్ ఎన్నికల హామీలు ఒకటేనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్రంలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్మించిన కొద్దిపాటి ఇల్లులు సైతం కూలిపోయే దశలో ఉన్నాయని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు పటిష్టంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి అధికారంలోకి వచ్చినాక ప్రతిపక్షాల,ప్రజల గొంతుకలు నొక్కేందుకు ధర్నా చౌక్ ఎత్తేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అద్భుతంగా ఉన్నాయని, ఆరు గ్యారెంటీలను వివరించారు. వాటితో కచ్చితంగా మార్పు సాధ్యమని స్పష్టం



చేశారు. బిఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలాన్ని అవినీతి మయమని ఆరోపించారు. దళిత బంధు కాదని దళిత దళారుల బంద్ అని ఘాటుగా విమర్శించారు. ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ పథకాలు భేష్ గా ఉన్నాయని, ముఖ్యంగా చేవెళ్ల దళిత డెకరేషన్ 12 పాయింట్లతో ఎస్సీ, ఎస్టీల మేలు జరుగుతుందని తెలిపారు. మ్యానిఫెస్టో అమలు చేయని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. సక్రమంగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందడం లేదని, కులాంతర వివాహాల ప్రోత్సకాలు సైతం గత మూడు సంవత్సరాలుగా అందించలేదని ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రతి గ్రామంలో అంబేద్కర్ వికాసా కేంద్రాలు ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. అమలు కానీ హామీలతో ప్రజలను, ఎస్సీ, ఎస్టీలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. చేవెళ్ల డిక్లేషన్ లో జనాభా దామాషా ప్రకారం దళితులకు 18 శాతం రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ హామీ హామీ ఇచ్చిందని, దళిత అందరూ ఏకమే కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత ఎంతైనా ఉందన్నారు. స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి,మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు స్థానిక ప్రజల ఆకాంక్షల మేరకు సొంత గ్యారెంటీ లతో ప్రజల్లో దూసుకు వెళ్తున్నారని, నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి,వివేక్ వెంకటస్వామి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.

# కాషాయనేతలారా ఇదేమి పద్ధతి?!



## బిజెపికి షాక్... గులాబీ గూటికి చేరిన అమీనా

### మైనార్టీలకు బిజెపిలో ప్రాధాన్యత నిల్

### 12 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్న ప్రాధాన్యత ఏది??

### పార్టీలో ప్రాధాన్యత లేకపోవడం వల్లే బిజెపికి గుడ్ బై చెబుతున్న

### బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా స్వచ్ఛభారత్ కన్వీనర్



వార్త మిర్రర్ – హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ ( బిజెపి) కి ఆ పార్టీ మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ కన్వీనర్ అమీనా షాక్ ఇచ్చారు. బిజెపికి గుడ్ బై చెప్పి , గులాబీ గూటికి చేరుకున్నారు. బిజెపిలో 12 ఏళ్లుగా వివిధ హోదాల్లో పని చేసినప్పటికీ, ప్రాధాన్యత లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతతత్వ పార్టీ అని , మైనార్టీలకు ప్రాధాన్యత ఉండదని ఎంతోమంది చెబుతున్నప్పటికీ, ఆ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేశానని తెలిపారు. అయినా, పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం వల్లే, చేసేది లేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మగవాళ్ళతో సమానంగా కష్టపడి పని చేసినట్లు వివరించారు. అయినా పార్టీ నాయకత్వం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ మోర్చాలో సాధారణ కార్యకర్తగా , హైదరాబాద్ సెంట్రల్ పార్టీ అధి కార ప్రతినిధి, మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ కన్వీనర్ గా పని చేసిన అమీనా బీజేపీని వీడి, బిఆర్ఎస్ లో పార్టీ అగ్ర నేతల సమక్షంలో చేరారు.

### గరుడుగట్టిన

### కాంగ్రెస్ కార్యకర్తకు కండువా కప్పుతారా??

### ఇంటికి రమ్మని పిలిచి చెప్పి...

### కనబడగానే కండువా కప్పి లాభం ఏమిటీ?

### కాంగ్రెస్ కార్యకర్తలను, నేతలే లక్ష్యంగా

### మునుగోడు లో బిజెపి ఆపరేషన్ ఆకర్ష్

### టార్గెట్ రాజగోపాల్ రెడ్డిగా చలమల రాజకీయాలు

### అయినా చలమల చేయగలిగింది ఏమీ లేదు





**( వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం )**

మునుగోడు నియోజకవర్గంలో బిజెపి నాయకులు దిగజారిపోయి కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి, పార్టీ మారినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం పట్ల ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పెద్దగోని రాములు కుటుంబం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతోంది. పెద్దగోని రాములు అంటే కాంగ్రెస్ పార్టీ... కాంగ్రెస్ పార్టీ అంటేనే పెద్దగోని రాములు అన్నట్లు గ్రామ ప్రజలందరికీ తెలుసు. అయినా ఆయన పెద్ద కుమారుడు పెద్దగోని కృష్ణయ్య, బిజెపి నాయకుడు వివిఎన్ గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరినట్లుగా ఆయనకు కండువా కప్పి సోషల్ మీడియాలో ఫోటోలను వైరల్ చేశారు. పెద్దగోని కృష్ణయ్య మరికాసేపటికే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అసలు ఏం జరిగిందని ఆరా తీయగా... పెద్దగోని కృష్ణయ్యను పనిని రమ్మని చెప్పి ఇంటికి పిలిపించుకున్న వీఎన్ గౌడ్, కాషాయ కండువా కప్పినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆయన అనుచరులు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పెద్దగోని కృష్ణయ్య తో మాట్లాడగా తానేమీ పార్టీ మారలేదని... తనది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమేనని స్పష్టం చేశారు. అయితే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు... నాయకులే లక్ష్యంగా బిజెపి నాయకత్వం ఆపరేషన్ ఆకర్ష కొనసాగిస్తుంది. మునుగోడు లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆర్థికంగా ప్రలోభ పెడుతూ, తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓటమి లక్ష్యంగా, బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. అయినా చలమల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని చేయగలిగింది ఏమీ లేదని మండి పడుతున్నారు. మునుగోడు నుంచి రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను ఎంతగా డబ్బులకు ప్రలోభ పెట్టి లొంగదీసుకున్న, తమ వెంట ప్రజలు ఉన్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయనకు రాజకీయంగా గుర్తింపునిస్తే, 15 నెలల వ్యవధిలోనే ఎమ్మెల్యే టికెట్ కావాలని, టికెట్ ఇవ్వకపోవడంతో పార్టీ ఫిరాయించిన నాయకుడు చలమల కృష్ణారెడ్డి అంటూ ధ్వజమెత్తుతున్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి ఎటువంటి గుర్తింపు లేదని, కానీ ఆయన పార్టీలో చేరిన వెంటనే పార్టీ రాష్ట్రస్థాయిలో కీలక పదవి ఇచ్చినప్పటికీ, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదన్న కారణంగా ఫిరాయించిన నాయకుడు చలమల కృష్ణారెడ్డి అంటూ ఫైర్ అవుతున్నారు. రేపు బిజెపిలో మాత్రం అడిగిన పదవి ఇవ్వకపోతే అయన కొనసాగుతారా? లేకపోతే ఆ పార్టీని కూడా వీడుతారా?? అంటూ నిలదీస్తున్నారు.



# అజ్ఞాత హీరో కథ

'భజరంగీ భాయ్‌జాన్' 'ఏక్తా టైగర్' '83' 'సుల్తాన్' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో విలక్షణ దర్శకుడిగా గుర్తింపు పొందారు కబీర్‌ఖాన్. ప్రస్తుతం ఆయన యువ హీరో కార్తిక్ ఆర్యన్‌తో ఓ ప్రేమకథా చిత్రాన్ని రూపొందించబోతున్నాడు. మే నెలలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమా విస్మరణకు గురైన ఓ అజ్ఞాత హీరో కథ అని, ప్రతి ఒక్కరి హృదయాల్ని స్పృశిస్తుందని చెప్పారు దర్శకుడు కబీర్‌ఖాన్. ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత ఇలాంటి గొప్ప హీరో పేరు చరిత్రలో ఎందుకు మరుగునపడిపోయిందనే ప్రశ్నలు తలెత్తుతాయి. చరిత్ర, దేశం మరచిపోయిన ఓ గొప్ప వ్యక్తి కథ ఇది. నా గత చిత్రాలకంటే పూర్తి భిన్నంగా ఉంటుంది' అన్నారు. తాను ఇప్పటివరకు విన్న కథల్లో ఇదే అత్యుత్తమమైనదని కార్తిక్ ఆర్యన్ పేర్కొన్నారు.

# చదువుకోవాలని చెప్పే అభిలాష



అమర్‌దీప్, అశ్విని రెడ్డి జంటగా నటిస్తున్న సినిమా 'అభిలాష'. ఈ సినిమాను శ్రీ హరిహర ధీర మూవీ మేకర్స్ పతాకంపై సీహెచ్. శిరీష నిర్మించారు. శివప్రసాద్ చలువాది దర్శకుడు. ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు శివప్రసాద్ మాట్లాడుతూ%ూ% 'జీవితంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను చెప్పే చిత్రమిది. మనతో పాటు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగా ఉపయోగపడుతుందో ఈ కథలో చూపిస్తున్నాం. ఎలాంటి అసభ్యతకు తావు లేకుండా నవరసాల భావోద్వేగాలతో ఈ సినిమాను రూపొందించాం' అన్నారు. నిర్మాత సీహెచ్. శిరీష మాట్లాడుతూ%ూ%'చదువు వద్దని చెప్పే ప్రతినాయకుడితో హీరో ఎలాంటి పోరాటం చేశాడు అనేది చిత్ర కథ. ప్రతి పాత్రకు తగిన నటీనటులు దొరికారు. త్వరలోనే మా చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. బాహుబలి ప్రభాకర్, సమ్మెట గాంధీ, అశోక్ కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : సౌమ్య శర్మ, సంగీతం : ఎం.ఎం.కుమార్.

# పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'మసూద' చిత్రం

'మసూద' చిత్రం ద్వారా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు హీరో తిరువీర్. ఆయన ప్రధాన పాత్రలో ఓ పీరియాడిక్ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఏషి యన్ ఫిల్మ్స్ నారాయణ దాస్ నారంగ్ సమర్పణలో రవికుమార్ పనస ఈ చిత్రా న్ని నిర్మిస్తున్నారు. జి.జి.దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సంద ర్భంగా నిర్మాత రవి కుమార్ పనస మాట్లాడుతూ 'వినూత్న కథాం శమిది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉన్నత సాంకేతిక విలువలతో ఈ సినిమాను తెరకెక్కించ బోతున్నాం. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం' అన్నారు.





# సినిమాకే తొలి ప్రాధాన్యం

గత ఏడాది 'థాంక్యూ' చిత్రం నిరాశపరచడంతో ప్రస్తుతం హిందీ, తమిళ సినిమాలపై దృష్టి పెడుతున్నది రాశీఖన్నా. వెబ్‌సిరీస్‌లలో కూడా సత్తా చాటుతున్నది. ఇటీవల ఆమె నటించిన 'ఫర్జీ' సిరీస్ ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. అందులో రాశీఖన్నా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రాశీఖన్నా మాట్లాడుతూ 'సినిమాలకు, వెబ్‌సిరీస్‌లకు నటన విషయంలో పెద్ద తేడా ఉండదు. షూటింగ్ వాతావరణం కూడా ఒకేలా అనిపిస్తుంది. అ యితే సినిమాల్లో నటిస్తే వచ్చే కిక్ వేరు. పెద్ద తెరపై మనల్ని మనం చూసుకోవడం గొప్ప అనుభూతి. అందుకే నా తొలి ప్రాధాన్యత సినిమాలకే. అయితే ఓటీటీ సిరీస్‌లలో ప్రయోగాలకు ఆస్కారం ఉంటుంది. మంచి కాన్సెప్ట్‌లను ఎంచుకోవచ్చు' అని చెప్పి ంది. ప్రస్తుతం ఆమె తమిళంలో 'యోధ' చిత్రంలో నటిస్తున్నది

# 'వకీల్‌సాబ్' సీక్వెల్?

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా వేణు శ్రీరాం దర్శకత్వంలో రూపొందిన 'వకీల్‌సాబ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. హిందీ 'పింక్' రీమేక్‌గా తెరకెక్కించిన ఈ సినిమా భావోద్వేగభరితమై కోర్ట్ రూమ్ డ్రామాగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ సినిమా విడుదలై రెండేండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ అభిమానులతో దర్శకుడు వేణుశ్రీరాం ట్విట్టర్ ద్వారా ముచ్చటించారు. 'వకీల్‌సాబ్' చిత్రానికి సంబంధించిన సీక్వెల్‌కు స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నదని తెలిపారు. అంతా సిద్ధమయ్యాక మరిన్ని వివరాల్ని వెల్లడిస్తానన్నారు. 'వకీల్‌సాబ్' చిత్రాన్ని థియేటర్స్‌లో రీరిలీజ్ చేయబోతున్నామని పేర్కొన్నారు. అంజలి, నివేదా థామస్, అనన్య నాగళ్ల, ప్రకాష్‌రాజ్, శృతిహాసన్ తదితరులు ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్ని పోషించారు.

